

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

తుది దశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 7 నవంబర్ 2025 | 16 పేజీలు


# బకాయిలు ఇవ్వాలని.. బంద్




కొనసాగుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల బంద్

కోట్లలో బకాయిలు నాలుగేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని వైనం

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపు సమస్య తీరడం లేదు. దశలవారీగా ఆందోళనలు చేపడుతు న్నప్పటికీ ప్రభుత్వము పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడం లేదు. ఒకవైపు కళాశాలల యాజమాన్యాలు మరోవైపు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చదువు పూర్తి చేసుకుని కళాశాలల నుండి బయటకు వెళ్లిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదు.



2లో

## గవర్నర్ పర్యటన కోసం కట్టుదిట్టమైన భద్రత : సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో గవర్నర్ పర్యటన కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వయంగా కార్యక్రమం జరిగే ప్రాంతాన్ని , భద్రతా చర్యలను పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

## ఇరుకు వంతెనలతో ఇబ్బందులు...

చిన్నగా ఉన్న వంతెనలు.. రాకపోకలకు వాహనదారుల ఇబ్బందులు



2లో

**కోనరావుపేట ప్రభాతవార్త :** కోనరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఉన్న వంతెనలు ఇరుకుగా మారడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెనలు కావడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందిగా మారింది ఇరుకైన వంతెనలు..నిమ్మపల్లి గ్రామం నుంచి మూల వాగు ప్రాజెకు. మరిమడ్ల కు వెళ్లే దారిలో ఉన్న వంతెన ఇరుకుగా మారి శీతలావస్థలో చేరింది నిజామాబాద్ జిల్లాకు వెళ్లడానికి ఇది ప్రధాన రహదారి, దీంతో ప్రతిరోజు. ఈ దారిన ప్రయాణిస్తుంటారు.



2లో

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అక్టోబర్ నెలలో 263 ప్రసవాలు జరిగాయని, జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగడం పట్ల కలెక్టర్ వైద్యులను అభినందించారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్‌బిఎస్‌కె బృందాలు రెగ్యులర్‌గా ప్రభుత్వ స్కూల్స్‌ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

## గవర్నర్ పర్యటన కోసం

## కట్టుదిట్టమైన భద్రత : సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో గవర్నర్ పర్యటన కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వయంగా కార్యక్రమం జరిగే ప్రాంతాన్ని , భద్రతా చర్యలను పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ కాన్వాయ్ సురక్షితంగా, సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు బందోబస్తును సమర్థవంతంగా ఏర్పాటు చేశామన్నారు. యాంటీ సాబొటేజ్ తనిఖీలు కార్యక్రమ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి యాంటీ సాబొటేజ్ చెకింగ్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కీలక ప్రాంతాలలో శాశ్వత (Static) భద్రతా సిబ్బందిని మోహరించనున్నామని తెలిపారు. భద్రతా వలయాన్ని పర్యవేక్షించేందుకు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా రోప్ పార్టీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమం జరిగే యూనివర్సిటీ, కలెక్టరేట్



ప్రాంగణంలో ప్రత్యేకించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని సీపీ తెలిపారు. భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం, క్షేత్ర స్థాయిలో ఉన్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి సీపీ తగిన సూచనలు మరియు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, విధిని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నట్లు పోలీసు కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, కమిషనరేట్ లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరుకు వంతెనలతో ఇబ్బందులు.

### చిన్నగా ఉన్న వంతెనలు. రాకపోకలకు వాహనదారుల ఇబ్బందులు

**కోనరావుపేట ప్రభాతవార్త :** కోనరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఉన్న వంతెనలు ఇరుకుగా మారడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెనలు కావడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందిగా మారింది ఇరుకైన వంతెనలు..నిమ్మపల్లి గ్రామం నుంచి మూల వాగు ప్రాజెక్టు. మరిమడ్ల కు వెళ్లే దారిలో ఉన్న వంతెన ఇరుకుగా మారి శిథిలావస్థలో చేరింది నిజామాబాద్ జిల్లాకు వెళ్లడానికి ఇది ప్రధాన రహదారి, దీంతో ప్రతిరోజు. ఈ దారిన ప్రయాణిస్తుంటారు ప్రాజెక్టు వద్ద ఉన్న వంతెన ఇరుకుగా వుంది ఇదే విధంగా మండలంలోని కనగర్తి గ్రామం నుంచి సుద్దాలకు వెళ్లే దారిలో ఉన్న, వంతెన భయంకరంగా మారింది ప్రతిరోజు ఈ వంతెనపై వేములవాడ కరీంనగర్ తదితర ప్రాంతాలకు ఎక్కువవాహన దారులు వెళుతుంటారు. వంతెన వద్ద ఎదురుగా ఒక వాహనం వస్తే మరో వాహనం వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. మూలాభాగవద్ద బ్రిడ్జిలు కొట్టుకపోవడంతో వంతెనలకు ప్రమాదం రాకముందేమరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

### వంతెనతో ఇబ్బందులు పడుతున్నాం...

**బిక్కుమల్ల సంతోష్ కనగర్తి**

మండలంలోని కనగర్తి నుంచి సుద్దాల గ్రామానికి వెళ్లే వారిలో ఉన్న వంతెన చిన్నదిగా మారింది. ఈ దారి గుండా ప్రతిరోజ వేములవాడ, కరీంనగర్, కోనరావుపేట తదితర ప్రాంతాలకు అధిక సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. కనగర్తి శివారులో వంతెన వద్ద రవాణాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

### వంతెన ప్రమాదం జరగకముందే ప్రభుత్వం పట్టించుకోవాలి.

**దొంతర వేణి శ్రీనివాస్ గౌడ్, నిమ్మ పెల్లి కోనరావుపేట**

మండలంలోని నిమ్మ పెల్లి గ్రామం నుంచి మరిమడ్ల ప్రధాన రహదారిలో ఉన్న వంతెన ఇరుకుగా మారింది మరిమడ్ల తో పాటు నిజామాబాద్ జిల్లా సిరికొండ, భీంగల్ తదితర ప్రాంతాలకు వాహనాలు వెళుతుంటాయి. ఈ వంతెన శిథిలావస్థలో చేరుకొని ప్రమాదకరంగా మారింది అధికారులు వెంటనే ఈ వంతెనను తొలగించి హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### తుది దశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ (పీఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో విద్యా శాఖ, పంచాయతీ, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ భవనాలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద జిల్లాలో మొదలు పెట్టిన పనులపై వివిధ శాఖల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో 49 అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరు కాగా, పలు భవనాలు పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను పూర్తి చేసి, పిల్లలను ఆకట్టుకునే రంగులు వేయాలని, నీటి వసతి మిషన్ భగీరథ ద్వారా కల్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల పనులను వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. భవిత కేంద్రాల భవనాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గడువు పెట్టి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 13 కేజీబీవీ ల్లో మంజూరు అయిన అదనపు తరగతి గదులు, మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చేయాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాకు మంజూరు అయిన పనులను వెంటనే మొదలు పెట్టి 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పీ హెచ్ సీ లు, సబ్ సెంటర్ల పనులను పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాలని సూచించారు. ఇంకా మొదలు పెట్టని పనులకు వెంటనే టెండర్లు చేయాలని, గడువులోగా పూర్తి చేయించి, ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పనులను పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, జీ సీ డీ ఓ పద్మజ, డీ పీ ఓ షర్ఫుద్దీన్, డీ డబ్ల్యూ ఓ లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు.



## బకాయిలు ఇవ్వాలని బంద్

### కొనసాగుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల బంద్

### కోట్లలో బకాయిలు నాలుగేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని వైనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపు సమస్య తీరడం లేదు. దశలవారీగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వము పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడం లేదు. ఒకవైపు కళాశాలల యాజమాన్యాలు మరోవైపు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చదువు పూర్తి చేసుకుని కళాశాలల నుండి బయటకు వెళ్లిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తేనే ఇస్తామని పట్టుపట్టడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఉద్యోగాలు సైతం కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ప్రైవేటు ఉద్యోగాలు కూడా పొందలేని పరిస్థితి ఏర్పడింది. కొంతకాలంగా ఆందోళనలు యాజమాన్యాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వము చర్చల తోటే సమస్యకు పరిష్కారం చూపుతుంది తప్ప బకాయి పడ్డ నిధులు మాత్రం విడుదల చేయడం లేదు. దీంతో సమస్య తిరిగి మొదటికి వస్తుంది. ఉమ్మడి జిల్లాలో బంద్ రోజురోజుకు తీవ్రమవుతుంది. ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ, తదితర వృత్తి విద్యా కళాశాలలు పాల్గొంటున్నాయి. దీంతో అన్ని కోర్సుల విద్యార్థుల చదువులకు అంతరాయం కలుగుతుంది. చదువులో విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో ఫార్మసీ కళాశాలల్లో జరగాల్సిన ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. మూతపడిన కళాశాలలకు కూడా బకాయిలు చెల్లించాల్సి ఉంది. 2021 నుంచి ఈ బకాయిలు ఉన్నాయి. ఒకవైపు తరగతులు జరగక మరోవైపు పరీక్షలు వాయిదా పడుతుండడంతో విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుంది. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులు ఫీజు చెల్లించి సర్టిఫికెట్లను తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో తమకు ప్రయోజనం కలగడం లేదని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాలుగా బకాయిలు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకులకు సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదు. నెలల తరబడి వేతనాలు పెండింగు లో ఉన్నాయి. కళాశాలల కు విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేకపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో కళాశాలలకు రియంబర్స్మెంట్ చెల్లించని కారణంగా కళాశాలలు తగ్గుతున్నాయి. ఇప్పటికి కూడా చెల్లించకపోతే మరిన్ని కాలేజీలు మూతపడే పరిస్థితి నెలకొంటుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనలు ఎంత మేరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాలి. రాష్ట్రంలో సుమారు 1200 కోట్లు రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నట్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు అంటున్నాయి. 300 కోట్లు విడుదల చేస్తామని నేటికి అమలు చేయలేదని అంటున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేసే అవకాశం లేకపోలేదు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్ష

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అక్టోబర్ నెలలో 263 ప్రసవాలు జరిగాయని, జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగడం పట్ల కలెక్టర్ వైద్యులను అభినందించారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్బిఎస్కె బృందాలు రెగ్యులర్గా ప్రభుత్వ స్కూల్స్ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆర్బిఎస్కె బృందాలు సందర్శించినట్లుగా పాఠశాలలకు సర్టిఫికెట్ జారీ చేయాలని, సదరు వివరాలు ఆన్ లైన్లో నమోదు జరిగేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం చర్యలు చేపట్టమని, ఎవరైనా వైద్యులు అందుబాటులో ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని నేరుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ నిర్దిష్ట సంఖ్యలో పారిశుధ్య కార్మికులు విధులకు హాజరయ్యేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాలు ప్రాంగణం రెగ్యులర్ గా క్లీన్ చేసుకోవాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 4 గంటల 7 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ విజయ్ కుమార్ తదితరులున్నారు.



# బిసిలు తమ శక్తిని చాటే సమయం ఆసన్నమైంది

**రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతాం**

**బిసి జెఏసి చెర్మన్ దాసరి ఉషా**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసిలు తమ శక్తిని చాటే సమయం ఆసన్నమైందని, బిసిల ఐక్యతను చాటి ఢిల్లీ వరకు రిజర్వేషన్ల నినాదాన్ని బలంగా వినిపించాలని బిసి జెఏసి 

చెర్మన్ దాసరి ఉషా పిలుపునిచ్చారు. రాజకీయాల్లో బహుజనులకు 42శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గురువారం మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ఎదుట బీసీ మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను ఉష ఉద్ఘాటించారు. బిసిల హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయతినిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రభుత్వాలపై ఉద్యమం కాదని, బహుజనుల జీవన మనుగడ కోసం ఆరాటమని స్పష్టం చేశారు. జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని వర్గాలతో కలిపి కమిటీని నియమించినట్లు ఆమె తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్లవెల్లి శంకర్, జిల్లా మహిళా కన్వీనరుగా సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుడ్ల సమ్మయ్య, మీడియా ఇన్‌ఛార్జిగా అబ్దుల్ మాలిక్ నియమితులయ్యారు. మౌనదీక్షలో వివిధ సంఘాల నాయకులు నల్లవెల్లి శంకర్, శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న, మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్, కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరుపతి, కంకటి శ్రీనివాస్, భూమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, జ్యోతి, బిజెపి నేత సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గంగారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు నీరటి రాజు తరచూ మద్యం తాగేవాడు. మృతుడు రాజు భార్య ఈనెల 3 న ఆరోగ్యం బాగాలేక తన ఇద్దరు కొడుకులను తీసుకొని తన తల్లిగారి ఊరైన ముత్తారం మండలం పారుపల్లి కి వెళ్ళింది. మద్యం మత్తులో గురువారం గంగారంలో గల తన ఇంటిలో దూలముకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వెంకటేష్ తో పాటు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు రాజుకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# అబ్సెంటిజం సర్క్యులర్‌పై ఆందోళనలో కార్మిక వర్గం

**టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

**సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో అబ్సెంటిజం సర్క్యులర్‌పై కార్మిక వర్గం ఆందోళన చెందుతుందని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో 100 మాస్టర్లు మూడు సంవత్సరాల లేకుంటే డిస్మిస్ చేసే ప్రక్రియ ఉండేదని, ఈరోజు 150 మాస్టర్లకు తక్కువ ఉన్నటువంటి వార్నింగ్ చార్జిషీట్లు, ఇంక్రిమెంట్లకు వంటి సర్క్యులర్లను తీసుకువచ్చారని తెలిపారు. 19 మాస్టర్స్ ఒక నెలలో చేసినటువంటి కార్మికుని పేరు నిన్న నోటీసు బోర్డులో వేశారని, సంవత్సర కాలమంతా పనిచేసే కేవలం ఒక్క నెలలో సర్ఫేస్ అయితే 20 అండర్ గ్రౌండ్ అయితే 16కు తక్కువగా ఉన్న వారిని కూడా పిలమాడం ఏ్కదెతే ఉందో వారిని ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా, మానసిక ధ్యైర్యం కోల్పోయే విధంగా కంపెనీ వ్యవహరిస్తున్నదని అన్నారు. ఈ నూతన అటెండెన్స్ విధానాన్ని స్వాగతిస్తున్నామని స్వయంగా గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రకటించడం కార్మికులంతా గమనిస్తున్నారని, ప్రభుత్వంలో ఉన్నామని చెప్పుకునే ప్రాతినిధ్య సంఘ



నాయకులు అన్ని సమస్యలు, వాగ్దానాలు ఎమ్మెల్యేలు, మంత్రి, ముఖ్యమంత్రి చేసి పెడతారని చెప్పుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. వీరందరికీ కర్రు కాల్చి వాత పెట్టే రోజు దగ్గర్లోనే ఉందని, అటెండెన్స్ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని, మెడికల్ బోర్డు నిర్వహణ త్వరలో జరగకుంటే కార్మిక లోకమంతా కలిసొచ్చే కార్మిక సంఘాలతో టిబిజికెఎస్ ముందుండి పోరాడుతుందని, త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, కోశాధికారి చెల్పూరి సతీష్, జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, కేంద్ర నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, వాసర్ల జోసెఫ్, రొడ్డ సంపత్, పల్లె సురేందర్, మురళీకృష్ణ, వెంకట్ రెడ్డి, రమేష్, పులిపాక శంకర్, నరేష్ కుమార్ తదితరులున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డస్ట్ తరలిస్తున్న టిప్పర్ సీజ్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నిరక్ష ్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తు ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించినట్లు వేములవాడ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. భారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్, కంకర తరలించే సందర్భాల్లో ప్రజలపై డస్ట్ పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సీజ్ చేసిన టిప్పర్ పై మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండల పరిధిలోని తాటికల్ గ్రామానికి చెందిన జనగాం రవీందర్ రైతు తన ఇంటి వద్ద నిలిచి ఉన్న రెండు ట్రాక్టర్ల బ్యాటరీలు మరియు బ్రిక్ మేకింగ్ వైబ్రేటర్స్ బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు వాటి విలువ దాదాపు 30 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## 20లోగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు 2025 కొరకు ఈనెల 20లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, హైదరాబాద్ లో జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం2025 సందర్భంగా రాష్ట్రస్థాయి లో ఎంపికైన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారిక అవార్డును అందించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## కుక్క దాడిలో వృద్ధురాలికి గాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో వృద్ధురాలిని వీధి కుక్క కరిచి తీవ్రంగా గాయపరిచింది. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవు తున్నారు. మండల కేంద్రం లో నివాసముండే ద్యాగల లచ్చవ్వ అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం మధ్యాహ్నం స్థానిక మెడికల్ షాపులో మందులు తీసుకుని ఇంటికి నడిచి వెళుతుండగా అంబేద్కర్ చౌరస్తా వద్ద వీధి కుక్క మీద పడి కరిచింది. ఆమె ఆరవటంతో స్థానికులు వచ్చి కుక్కను వెళ్లగొట్టారు 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. వీధి కుక్కల వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కల బారినుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని బీబీరాజపల్లి ఎస్ ఆర్ ఎస్ పి కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్టు ఎస్ ఐ కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. నీటి ప్రవాహానికి కొట్టుకువచ్చినదని మహిళ వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు ఉంటుందని బీబీరాజపల్లి శివారు కాలువలో గుర్తు మృతదేహం ఉందన్న స్థానికులు సమాచారం అందించటంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని బయటకు తీసి ప్రభుత్వాసుపత్రి లో మార్చ్యురిలో ఉంచినట్టు తెలిపారు. వివరాలు తెలిసినవారు గొల్లపల్లి ఎస్ ఐ 8712656826, ధర్మపురి సిఐ 8712656817 నెంబర్‌లు సంప్రదించాలన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు యువకుడి ఆత్మహత్యాయత్నం

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల పోలీస్ స్టేషన్ వద్ద ఓ యువకుడు పెట్రోల్ తో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది, వివరాలలోకి వెళితే.. మండలంలోని నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ ఏరియాకి చెందిన మహమ్మద్ అఖిల్(25) యువకుడు గత నెల 10 న ఆత్మహత్య చేసుకున్న తన తల్లి మరణం కేసులో కొందరు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేస్తూ గురువారం మధ్యాహ్నం మల్యాల పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ ఎక్కిన అఖిల్ బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ ఒ ్నటిపై చల్లుకొని ఆత్మహత్య కు ప్రయత్నం కు పాల్పడగా వెంటనే పోలీస్ స్టేషన్లో ఉన్న పోలీసులు, స్థానికులు అడ్డుకొని యువకుడిని పై నీళ్లు చల్లి కిందకు దింపి కాపాడారు, కాగా, యువకుడు పెట్రోల్ పోసుకోవడం వల్ల కళ్ల మంట రావడంతో పోలీసులు వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించారు, ఇదిలా ఉండగా, గత అక్టోబర్ 10న డబుల్ బెడ్ రూమ్ ఏరియా కు చెందిన అన్వారి బేగం ( 37) తన భర్త జైలు లో ఉన్నందున, ఒంటరితనం, ఆర్థిక బాధలు భరించలేకనే ఇంటిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయిందని మృతురాలు కుమారుడు అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లోనే మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, అయితే ఈ సంఘటనలో తన తల్లి మరణానికి కారకులైన మరికొందరిపై కూడా చర్యలు తీసుకోవాలని మళ్ళీ అఖిల్ ఈ దారుణానికి పాల్పడడం కోసం మెరుపు.

# రోడ్డుపై ధాన్యం.. ప్రమాదానికి గురైన మహిళ....

### తుంటి బొక్క విరిగిన పేద మహిళ





**కథలాపూర్, ప్రభాతవార్త :** రోడ్డు భద్రతను పూర్తిగా గాలికొదిలేస్తూ, తక్కళ్లపెల్లి బొమ్మెన రహదారిపై ఆరబోసిన ధాన్యం కుప్ప కారణంగా ఒక నిరుపేద మహిళ తీవ్రంగా గాయపడింది. బైక్‌పై వస్తున్న అక్కెల నరేంధర్ భార్య లక్ష్మి ప్రమాదానికి గురై, తుంటి బొక్క విరిగి మంచం పట్టింది. ఈ కుటుంబం రెక్కాడితే గానీ డొక్కాడని దయనీయ స్థితిలో ఉంది. అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టింది. నిర్లక్ష్యానికి పరాకాష్ట కోరుట్ల నుండి బొమ్మెనకు దంపతులు బైక్‌పై వస్తుండగా, తక్కళ్లపెల్లి, బొమ్మెన మార్గంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్ప కనిపించింది. ఆ ధాన్యం జారిపోకుండా దానిపై పెట్టిన బండ రాయిని గమనించకుండా, బైక్ అదుపు తప్పి పడిపోయింది. ఈ దుర్ఘటనలో లక్ష్మి నడుము తుంటి బొక్క తీవ్రంగా విరిగిపోగా ఇప్పుడు ఆపరేషన్ చేయించుకొని మంచం పాలు అయ్యింది. లక్ష్మి కుటుంబం రోజువారీ కూలీపై ఆధారపడి జీవించే వారు. ఇప్పుడు ఆమె మంచం పాలు కావడంతో, కుటుంబ పోషణ ప్రశ్నార్థకమైంది. చికిత్సకు అయ్యే ఖర్చు, ఆదాయం లేకపోవడం ఈ పేద కుటుంబాన్ని తీవ్ర దుఃఖంలో ముంచింది. వారి కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో, ఎలా పరిష్కరించుకోవాలో తెలియని నిస్సహాయత వారిది. ఈ రహదారిపై ధాన్యం ఆరబోయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇటువంటి సంఘటనల కారణంగా ఎంతోమంది వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు ఈ సమస్యను పూర్తిగా పట్టించుకోవడం లేదనేది స్థానికుల ప్రధాన ఆరోపణలున్నాయి. రోడ్ల భద్రతకు ముప్పు కలిగించే విధంగా వ్యవ హరించడం నేరం అయినప్పటికీ, అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదన్నారు. క్షతగాత్రురాలు లక్షి ్మ కుటుంబానికి ప్రభుత్వమే తక్షణ ఆర్థిక సహాయం అందించి, ఉచితంగా మెరుగైన వైద్యం చేయించాలని, రోడ్డుపై ధాన్యం ఆరబోసిన వ్యక్తులను గుర్తించి, వారిపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## సైబర్ జాగ్రుక్త దివాస్ పై అవగాహన కార్యక్రమం

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని వెంకటరావుపేట జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఖిసైబర్ జాగ్రుక్త దివాస్‌ను పురస్క రించుకుని ఉమ్మడి మేడిపల్లి మండల పోలీసులు ఆధ్వర్యంలో విద్యార్థు లకు సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి విద్యార్థులకు ముఖ్యమైన సామాజిక అంశాలపై విలువైన సూచనలు ఇచ్చారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారం రక్షణ గురించి వివరించారు. అలాగే గంజాయి వంటి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ రూల్స్ పాటించడం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులు ఇప్పటినుండే క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సాహిస్తూనే, భవిష్యత్తులో మంచి అవకాశాల కోసం ఉన్నత విద్య వైపు దృష్టి సారించేలా మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగడానికి చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి అని ఎస్సై శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం

**భీమారం, ప్రభాతవార్త :**



ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని అక్షరాలా నిజం చేస్తూ, జీర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో శనివారం భీమారం మండలంలోని గోవిందారం గ్రామ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ, సంయుక్త మంజునాథ దంత వైద్యశాల డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించగా, డాక్టర్ రాజశేఖర్ విద్యార్థులకు దంత సంరక్షణ గురించి, ముఖ్యంగా బ్రష్ చేసే సరైన పద్ధతి గురించి తెలిపారు. దంత వ్యాధులు వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించారు. దాదాపు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షల అనంతరం, విద్యార్థులందరికీ సంస్థ తరఫున ఉచితంగా బ్రష్‌లు, పేస్టులు, మోత్ వాష్, అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేన్, రాజేశం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పుల్ల ఉమాదేవి, మాజీ సర్పంచ్ తోకల నరసయ్య, ఎన్ఆర్ఐ పేట నారాయణ, పుల్ల దేవయ్య, శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు, పేట వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల నియోజకవర్గంలో వివిధ కారణాలవల్ల మరణించిన బాధిత కుటుంబా లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరా మర్శించారు. కోరుట్ల పట్టణానికి చెందిన ఎల్లుట్ల కృష్ణ ఇటీవల వినాయక విగ్రహాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈరోజు మరణించాక ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన విధంగా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. కోరుట్ల మండలంలోని జోగినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షురాలు దూలూరి గంగరాజు రాజేశం అత్త దూలూరి నర్సవ్వ అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఏలేటి మహిపాల్ రెడ్డి, తేలు రాజ్ కుమార్ పూతవని శంకర్, మాజీ సర్పంచ్ దూలూరి నర్సింలు, మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కోరుట్లలోని పిఆర్బిఎం జూనియర్ కాలేజీలో కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ ఎం. చిరంజీవిలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులకు రోజు రోజు జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన, రానున్న రోజుల్లో ఎవరు కూడా సైబర్ బారిన పడకుండా, వారి డబ్బులు పోగొట్టుకోకుండా యువతను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తులో ఎవరైనా సైబర్ నేరాలకి బాధితులు అవితే వారు వెంటనే 1930 నంబర్ కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సిఐ సూచించారు. యువత ఈ మధ్యకాలంలో గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకీ బానిసలై వారి బంగారు భవిష్యత్తును, కోల్పోతున్నారని మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే నష్టాలు అనర్థాల గురించి చాలా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోలకు శిక్షణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గ్రూప్ 1 ద్వారా ఎంపీడీవో లుగా నియామకం అయినా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో గణేష్, మెట్పల్లి ఎంపీడీవో సురేష్ లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాఠశాల, నర్సరీ, పల్లె ప్రకృతి వనము, అంగన్వాడీ, సిగ్రీగేషన్ షెడ్, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ గురించి వివరించడం జరిగింది. ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ, మండల పరిషత్ విధులు ఉపాధి హామీ పనులు, సంక్షేమ పథకాలు, స్వచ్ఛభారత్ మిషన్, ఇంజనీరింగ్ పనులపై ఎంపీడీవో వోదెల రామకృష్ణ పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోరుమల్లలో త్రయోదశి పూజలు

**మేడిపెల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని పోరుమల్ల గ్రామంలో గల ఓంకారేశ్వర ఆలయం లో గురువారం త్రయో దశి సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ చాలా రోజులుగా ప్రతినెలా వచ్చే త్రయోదశి నాడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు, అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల భక్తులు కూడా ఓంకారేశ్వరుని సందర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా

### జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం

**కోరుట్ల, ప్రభాతవార్త :** వేసవికాలంలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం అన్నారు. కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్ లో ఉన్న 33/11కేవీ సబ్ స్టేషన్ లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నూతన 8ఎంవీఏ సామర్థం గల విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ను జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ 8ఎంవీఏ సామర్థం గల విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాట్ల కొరకు విద్యుత్ శాఖ సుమారు రూ. 95 లక్షలు వెచ్చించించిందని తెలిపారు. రాబోయే వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో అంతరాయాలు లేని విద్యుత్ అందించడం సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూదన్, జగిత్యాల టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం, ఎంఆర్ టీ డివిజన్ ఇంజనీర్ గోపికృష్ణ, కోరుట్ల ఏడీఇ బిప్పరాతి రఘుపతి, ఏఇ సల్వాజి శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోజన విద్యపై శిక్షణ కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు వయోజన విద్య అమలుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్ శ్రీ దుర్గ మండల సమాఖ్య అధ్యక్షురాలు సంద పద్మ అధ్యక్షత నిర్వహించారు. గ్రామ సంఘాల ఇద్దరు పాలకవర్గ సభ్యులు, గ్రామ సంఘ సహాయకులు (విఓఏలు) పాల్గొన్న ఈ శిక్షణకు ఓరుగల్లు మహాసభ సీనియర్ సిఆర్పీలు జె. అనిత, వై. కౌశజహ శిక్షణ అందించారు. ఎంపిడిఓ స్వరూప ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళా చదువుకోవాలి. చదువుతో ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన పెరుగుతుంది. గ్రామస్థాయిలో విద్యా చైతన్యం కల్పించాల్సిన బాధ్యత మీది అని సూచించారు. సిఆర్పీలు అనిత, కౌశజహ శిక్షణలో భాగంగా సామాజిక



చైతన్యం, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన, సమానత్వం, పిల్లల విద్యపై ప్రభావం, నాయకత్వ మార్పు, డిజిటల్ యుగంలో అనుసంధానం వంటి అంశాలపై వివరించారు. అలాగే గ్రామ సంఘాల పాత్ర గురించి కూడా విపులంగా చర్చించారు. చివరగా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ, సిఆర్పీలు వయోజన విద్యపై అద్భుతమైన శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా గ్రామాలలో సాక్షరతా చైతన్యం విస్తరించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో యంఈఓ శ్రీనివాస్, ఎపియం మల్లేశం, సీసీలు శ్రీనివాస్, విరాకుమార్, కమలాకుమారి, స్వరూప, అకౌంటెంట్ సుకన్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిక్షనరీలు,రాజ్యాంగ పుస్తకాలు అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామ వాస్తవ్యులు మా పాఠశాల పూర్వ విద్యార్థిజవ్వాజి సురేష్ సీఐ(ఎనమాముల వరంగల్) గురువారం రోజున తెలుకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి,విద్యార్థులందరికీ డిక్షనరీలు,రాజ్యాంగ పుస్తకాలను అందించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని,క్రమశిక్షణ,దేశభక్తి పెంపొందించుకోవాలని, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎస్ఎస్సి బోర్డు ఎగ్జామ్ లో మండల,జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే మా పాఠశాల విద్యార్థులకీ ప్రైజ్ మనీ ఇస్తామని సిఐ సురేష్,జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.గతంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్,పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్, ఉపాధ్యాయులు,మాజీ సర్పంచ్ గోడిసెల రవి,వెంకటేష్,గ్రామ పెద్దలు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐసిఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఎఐసిఎఫ్) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్ నియమితులయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో గల చర్చిలో గురువారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎఐసిఎఫ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దపాటి విజయ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎఐసిఎఫ్ కోఆర్డినేటర్గా పల్లె శాంతిరాజును నియమించారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేటకు చెందిన పల్లె శాంతిరాజ్ కుల మతాలకు అతీతంగా విభిన్నమైన సామాజిక కార్యక్రమాలు చేస్తూ 23 సార్లు తన రక్తాన్ని దానం చేసిన సామాజిక కార్యకర్తగా ఉండడం వల్ల తన సేవలను గుర్తించిన నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన విజయరాజుకు పల్లె శాంతిరాజ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో473 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో మెడికల్ పూర్తి చేసి ఇప్పటి వరకు కారుణ్య నియామక పత్రాలు పొందని దాదాపు 473 మంది అభ్యర్థులకు ఈ నెల 12న కొత్తగూడెం వేదికగా నియామక పత్రాలు అందజేయడం జరుగు తుందని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుందని తెలిపారు. తాము నిరంతరం యాజమాన్యం, ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడి ఫలితంగానే ఇది సాధ్యమైందని అన్నారు.

# వినియోగదారుల సేవయే లక్ష్యం

ప్రభాతవార్త కొనరావుపేట



వినియోగదారుల సేవయే లక్ష్యం అని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన తిక్కల జగన్ సంబంధించిన గొర్రె, గతంలో విద్యుత్ షాక్ ప్రమాదంతో మృత్యువాత పడిందన్నారు. సెస్ సంస్థ నుంచి నష్టపరిహారంగా తిక్కల జగన్ కు రూ. 7 వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెప్పాల శంకర్ , నోముల లింగారెడ్డి,సెస్ ఏఈ దివ్య, అనీల్ లు ఉన్నారు.

# ఇందిరమ్మ గృహాలను త్వరతగతిన పూర్తి చేయాలి

మండల ప్రత్యేక అధికారి రవీందర్

చందుర్తి నవంబరు 6: ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరత గతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ కట్ట లింగంపేట గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల తోపాటు, నిర్మాణం పూర్తయిన ఇండ్లను, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మర్రి గడ్డలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు గన్నిసంచుల కోరుత ఉందని మండల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకురాగా, వెంటనే డీసీఎస్ఓ చంద్రశేఖర్ కు ఫోన్ చేసి గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లుకు తరలించాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి బి ప్రదీప్ కుమార్, ఐకెపి సీసీలు, వివోఏలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు, వృద్ధులకు ఉపకరణాలు

మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి

**చందుర్తి, నవంబరు 6: ప్రభాతవార్త** అర్హులైన దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఉపకరణాలు అందిస్తామని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం అలింకో సంస్థ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులని వివక్షత చూపవద్దని, అందరితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు. దివ్యాంగులు యూడీఐడీ కార్డు కోసం మొబైల్ లేదా మీసేవా ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు కేటాయించిన రోజులలో దవాఖానకు వెళ్లాలని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అర్హత సాధించిన వారికి చేతి, చంక కర్రలు, వీల్చైర్లు, వినికిడి యంత్రాలు, టెట్రాప్యాడ్, మోకాళ్ల పట్టీలు మొదలైన సహాయక పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు కావలసిన పత్రాలు వెంట తీసుకొని రావాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మరాజం, సీడీపీవో సౌందర్య, ఎంపీడీవో రాధ, ఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు శంకరమ్మ, మమత తో పాటు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ను పరామర్శించిన ఇనుముల

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ తండ్రి ఒడ్నల చిన్న మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం మంథని మాజీ ఉప సర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ పరామర్శించారు. మున్సిపల్ పరిధిలో గల పద్మశాలి వాడలో నీ చిన్న మల్లయ్య నివాసం లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట వివిధ పార్టీలకు చెందిన వారి తో పాటు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు. అదేవిధంగా పట్టణంలో ఇటీవల మృతి చెందిన సిరిపురం వీరలక్షి ్మ, రావికంటి సాయికృష్ణ కుటుంబాలను పరామ ర్శించి, వారికి నివాళులు అర్పించారు.

# సైబర్ నేరాలుపై అవగాహన కలిగివుండాలి

**మంథని ఎస్సై డి.రమేష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మంథని ఎస్సై డి రమేష్ సూచించారు. సైబర్ జగ్రూక్త దివాస్ సందర్భంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గురువారం మంథని సోషల్ వెల్ఫేర్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై డి. రమేష్ మాట్లాడుతు ప్రస్తుత సాంకేతిక రోజులలో అందరు సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏపీకే ఫైల్ ఓపెన్ చేయవద్దని,అపరిచిత ఫోన్ నెంబర్ల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని, అపరిచిత వ్యక్తులు చేసే వీడియో కాల్స్ కి స్పందించవద్దని, ఎవరికి ఓటిపి లు చెప్పవద్దని, ఆన్లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, అధిక డబ్బులు వస్తాయని ఆశపడి మోసపోవద్దని,అలాంటి వాటిని నమ్మవద్దని, ఏదైనా సైబర్ మోసం జరిగినట్టు గ్రహిస్తే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని ఆయన అన్నారు.

# ముగిసిన యోగ శిక్షణ తరగతులు

ఆరోగ్యకరమైన జీవనం యోగ ద్వారా మాత్రమే సాధ్యం

యోగ గురూజీ కలింగరాజ్

**బీర్ పూర్ ప్రభాత వార్త.**జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీకృష్ణ అష్టంగా యోగ శ్రీ కలింగరాజు గురూజీ ఆధ్వర్యంలో 11 రోజులపాటు నిర్వహించిన యోగా శిక్షణ తరగతులు ముగిసాయి. 11 రోజుల పాటు వివిధ రకాల యోగ భంగిమలు ఆసనాలు, నేర్పించడంతోపాటు జీవితంలో మంచి నడవడికతో నడవడానికి మంచి చెడులలో మంచి మార్గంలో పయనించడానికి ఉండాల్సిన లక్షణాలను గురించి వివరించారు.భగవంతుని మార్గం తెలుసుకోవడానికి అన్వేషించాల్సిన అవసరం లేకుండా చుట్టూ జరుగుతున్న మాయ తెరలను ఎలా తొలగించుకోవాలో భగవంతుడిని మనలోనే చూసుకోవాలని మానవసేవే మాధవ సేవ అని అందరిలోనూ మాధవుడు కొలువై ఉంటాడని అది తెలుసుకున్నప్పుడే మానవ జన్మకు విలువ ఉంటుందని దివ్యదృష్టి జ్ఞానాన్ని పొందడానికి ఉండాల్సిన లక్షణాలు పాటించాల్సిన నియమాల గురించి అద్భుతమైన జ్ఞానోదయం కలిగించారు. యోగాసనాలతో పాటుగా నిత్యజీవితంలో పాటించాల్సిన ఆహార అలవాట్ల గురించి అమృత ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో జరిగే మంచి మార్పులు మానవ జీవితానికి అమృత ఆహారమే ఆరోగ్యదాయకమని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 25 మంది 11 రోజులపాటు గురూజీ బోధించిన యోగాసనాలను చక్కగా నేర్చుకున్నారు. ఆరోగ్యం ఆనందం పొందడానికి యోగ మాత్రమే ఏకైక మార్గమని ప్రతి ఒక్కరూ యోగ నేర్చుకుని ఆరోగ్యంగా జీవించాలని గురూజీ తెలియజేశారు.



# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ.**

**జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పేర్కొన్నారు.మెటుపల్లి మండలంలోని చౌలమద్ది,రామారావుపల్లె గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్స్, టార్పలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర,టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని,రైతులు తమ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు,వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి,పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం పెద్దాపూర్ గ్రామంలో నిజాం రైస్ ఇండస్ట్రీ రైస్ మిల్లును పరిశీలించి, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే వరి ధాన్యమును వెంటనే అన్లోడ్ చేయించాలని లారీలను పెండింగ్ ఉంచకుండా హమాలి వర్కర్ లను ఎక్కువ మందిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

**రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..**

ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ. 2389/,బి గ్రేడ్ రకానికి రూ.2369/ కల్పిస్తుందని, రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ నీత,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ.**

**జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** భూభారతి ద్వారా భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంను అదనపు కలెక్టర్ లత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, సర్టిఫికెట్లు వెనువెంటనే ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్,తహసిల్దార్ నీత,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోజోరు మీద ఉన్న కాంగ్రెస్ నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గురువారం ప్రచార కార్యక్రమంలో కోరారు.ఈసందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హిమాంగూడ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, ప్రజాసేవ పట్ల కట్టుబాటున్న నవీన్ యాదవ్ ను గుర్తించారని, ఆయనను విశ్వసించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ విజయం నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపును ఇస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై గట్టి విశ్వాసం ఉంచారని, ఆ నమ్మకం ఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతిబింబిస్తుందని తెలిపారు. నవీన్ యాదవ్ విజయం ప్రజా విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరే రాజకుమార్,మహమ్మద్ జాఫర్,రాజేందర్, రాజేష్ సాయిబుద్దీన్,సమీర్,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున రక్తదానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**




ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం కాగా మెట్ పల్లి పట్టణానికి చెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి గోపనవేణి రమేష్ యాదవ్ గురువారం రక్తదానం చేశారు. కాగా తన పుట్టినరోజున రక్తదానం చేయడం తనకు ఎంతో సంతోషం కల్గిందని జిల్లా కార్యదర్శి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. పుట్టినరోజున అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రమేష్ యాదవ్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సన్మానించి అభినందించారు.

## పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జిల్లా పంచాయతీ అధికారి రేవంత్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుద్ధం పట్ల పంచాయతీ సిబ్బంది శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ అన్నారు. మండలంలోని చౌలమద్ది గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ గురువారం సందర్శించారు.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు,రికార్డులు, డంపింగ్ యార్డ్,పల్లె పకృతి వనం సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేసారు.పంచాయతీ రికార్డులు పూర్తి స్థాయిలో సక్రమంగా ఉంచాలని,గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అలాగే గ్రామపంచాయతీ ద్వారా ప్లాస్టిక్ సేకరించి నిధులు సమాకుర్చు కోవాలని తెలిపారు.అనంతరం డీపీవో ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డీఎల్పిఓ సుదర్శన్ నాయక్,ఎంపీవో మహేశ్వర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రవికుమార్,కారోబార్ వాసాల రాములు,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.మండలంలోని కోనరావుపేట,కొండ్రికర్ల గ్రామాల్లో ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో సొసైటీ సీవో తిరుపతి, డైరెక్టర్లు సంగ గంగాధర్,గోరుమంతుల ప్రవీణ్,సతీష్, పెంట ప్రవీణ్, ఆకుల శ్రీనివాస్ వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి సోహైల్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి సోహైల్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి మైనార్టీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గంగుల వివేక్ వెంకటస్వామి సారధ్యంలో జూబ్లీహిల్స్ లో ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మెట్ పల్లి పట్టణానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ మహమ్మద్, ఎండి తలహా పాల్గొన్నారు.

## దినదిన గండంగా మట్టి రోడ్డు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రానికి కూత వేటు దూరములో ఉన్న చిన్న పల్లె నారెడ్డిపల్లె. ప్రస్తుతం వంతడుపుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పల్లె టూరు.ఆ పల్లెలో నివసించే కుటుంబాలు అన్ని వ్యవసాయ ఆధారిత కుటుంబాలే. తెల్ల వార్లు లేచినప్పటి నుండి సాయంత్రం వరకు పొలం పనుల్లో బిజీగా ఉండే వారు అవసరాల నిమిత్తం దగ్గరలో ఉన్న ఇల్లంతకుంట మండల కేంద్రానికి వచ్చిపని పూర్తి చేసుకొని వెళ్లుంటారు.మండల కేంద్రానికి దాదాపు 3కిలో మీటర్ల దూరము, అదే గ్రామ పంచాయతికి వెళ్లాలన్న దాదాపు 2కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయాల్సిందే.పల్లె వాసులు ప్రయాణం చేయాలంటే మట్టి రోడ్డే వారికి దిక్కు.రాత్రిళ్ళు వెళ్లాలంటే వారికి నరకమే.గుంతలమయంతో కూడుకున్న రోడ్డుపై ప్రయాణం చేయడం,రోజు ఇబ్బంది తప్పడం లేదు.ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు పల్లె వాసుల భాధలు వర్ణనాతీతం.ఏ చిన్న వాహనములో



ప్రయాణించిన గమ్యానికి చేరుకోవడం అగ్ని పరీక్షే.ప్రభుత్వాలు మారిన పల్లె వాసుల బతుకులు మారడం లేదు.అంతేకాకుండా రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్లు ఇరుకుగా ఉన్న రోడ్డును ఆక్రమిస్తున్నాయి.గత వారం రోజుల క్రితం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా లోడు చేసిన లారీ రోడ్డు బాగా లేకపోవడముతో రెండు రోజులు కేంద్రం వద్దే నిలిచి పోయిందని రైతులు తెలిపారు.ఇప్పటికైనా మట్టి రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.




## రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రహీంఖాన్ పేట నుండి ఎర్నాస్ పల్లె వరకు రోడ్డు గుంతల మయం కావడముతో గురు వారం గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. రహీంఖాన్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పర్శరాములు,బిజెపి నాయకులు బత్తిని స్వామి గ్రామస్తుల సహకారముతో ట్రాక్టర్ల సాయముతో రోడ్డును మట్టితో చదును చేయించారు.ప్రభుత్వం ద్వారా టెండర్ లు జరిగిన పనులు చేపట్టక పోవడముతో ప్రయాణికులకు గుంతల రోడ్డు రోజు గండంగా మారింద న్నారు.ప్రయ ాణికులు,విద్యార్థులఅవస్థలను దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా చదును చేయించడం జరిగిందన్నారు.

## బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:



బీసీలకు విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు .గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జ్యోతిభా పూలే విగ్రహం వద్ద మూతికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ , మోన దీక్ష చేశారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కొరకు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించి రాజ్యాంగ సవరణ చేసి అమలు చేయవలసిన సమయం వచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని బీసీ సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు పోరాడుతూనే ఉంటామని బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లను సాధించుకొని తీరుతామని ఎంతవరకైనా తెగిస్తామని ప్రాణ త్యాగానికైనా సిద్ధమని అన్నారు , రాష్ట్ర బీసీ జేఏసీ తీర్మానం మేరకు అన్ని జిల్లాలలో బీసీ ఉద్యమం బలోపేతం అయిందన్నారు. ఢిల్లీలో పార్లమెంట్ మోదీ ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు,బీసీల ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం బీసీ ల అభివృద్ధి, రిజర్వేషన్ల కొరకు బీసీలు అందరూ బీసీ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు. ఈ మోన దీక్ష నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు తడుక కమలాకర్, పిబోయిని శ్రీనివాస్ ,బూర ఆంజనేయులు చెన్నమనేని రాజకుమార్ ,దుబాల కొండయ్య, తోట్ల రాములు యాదవ్, కందుకూరి రామాగౌడ్,ఇల్లంతకుంట తిరుపతి, కంచర్ల రాజు, తోట్ల మల్లేశం యాదవ్,కోడం రవి ,చిలక శ్రీనివాస్ సామల తిరుపతి,అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ నిర్వాహకులను ఆదేశించారు.మండలములోని వెల్జిపూర్, దాచారం గ్రామాలలో గురువారం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.తూకములో తేడాలు రాకుండా చూడాలన్నారు. రైతులకు అసౌఖర్యం కల్పిస్తే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు తెలిపారు.అనంతరం వెల్జిపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్ పనులను పరిశీలించారు.చింతల కుంట పల్లె లో ఉన్న రైస్ మిల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం లతా మంగేశ్వరి,నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

## పోలీసు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాపులు, లాడ్జీలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారు .ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలానే లక్ష ్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు .టాస్కోఫోర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో,పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్ ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో విస్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడాలో రాణించాలి

దేవంపల్లి గురుకులంలో జోనల్ స్థాయి క్రీడాలు ప్రారంభం కలెక్టర్ పమేల సత్పత్తి

మానకొండూర్: ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలని కలెక్టర్ ప్రమీల సత్పతి అన్నారు. గురువారం మానకొండూర్ మండలం దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్యఅతిథిగా పాల్గొని జోనోస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ..విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.జోన్3 పరిధిలోని సిద్ధిపేట,రాజన్న





సిరిసిల్ల,కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు.6,7,8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్,కబడ్డీ,రన్నింగ్,హై జంప్,లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,గురుకుల ప్రిన్సిపాల్ జగన్నాథం, తాహసిల్దార్ విజయకుమార్, మానకొండూరు సిఐ సంజీవ్, ఎంపీడీవో వరలక్ష్మి ్మ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కొమురయ్య, రేణుక, సూపరింటెంట్ శ్రీనివాస్, జమ్మికుంట ప్రిన్సిపాల్ లచ్చయ్య, వెంకటరామిరెడ్డి, ఉదయ్ కుమార్, అధికారులు,క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన

## ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని సూచనలు చేసిన పోలీస్ అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది ఇందులో బాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని, సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో, ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను పోలీసులు ప్రత్యక్షంగా కలుసుకుని, సైబర్ మోసాల నుండి రక్షించుకునే విధానాలపై వివరించారు. ప్రజలు ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు చేయడం, షాపింగ్, ట్రేడింగ్, సోషల్ మీడియా ఉపయోగించడం వంటి సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఫోన్ కాల్స్, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింక్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు దొంగిలించి ఖాతాల్లో నుంచి డబ్బు




తీసుకుంటున్నారని తెలిపారు. సైబర్ మోసల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయరాదు, బ్యాంకు వివరాలు, ఓటిపి ఆధార్, పాన్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదు, ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలి, లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పలు గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజు సంఘం చైర్మన్ ముప్పాల రామచందర్ రావు చేతులమీదుగా ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ బీర్ పూర్ సంఘం పరిధిలో నిర్వహించు కొనుగోలు కేంద్రాలు పి పి సి తుంగూరు, పి పి సి చేర్లపల్లి, పిపిసి కందెనకుంట, పి పి సిమోతీ నగర్ సెంటర్స్ లను ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మార్వో సుజాత , ఏవో తిరుపతి , గిరి దావర్ రాహుల్ , ఏ ఈ ఓలు శిరీష వినోద్ , జిపిఓ లు నరేందర్, రఫీ సంఘం పాలకవర్గ



సభ్యులు రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు పాఠశాల, కళాశాల, విద్యార్థులకు, ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి సైబర్ జాగ్రూక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది... ఈ సందర్భం గా పోలీస్ అధికారులు మాట్లాడుతూ . విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైం పై అవగాహన కల్పించడంలో భాగంగా సైబర్ జాగ్రూక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ˜సైబర్ నేరాల నుంచి రక్షి ంచుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్, ఐపిఓ స్కామ్‌ల పేరుతో జరుగుతున్న




మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నయని , సైబర్ ఫిర్యాదు లో ,ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసు లు నమోదు అవుతున్నాయని అన్నారు . ఇలాంటి మోసాలకు ఎక్కువగా సీనియర్ సిటిజన్లు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణులు ప్రధానంగా బలవుతున్నారు. ˇత్వరగా డబ్బు సంపాదించవచ్చు అనే ఆశతో నకిలీ పెట్టుబడి యాప్స్, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మోసపోతున్నారు అన్నరు. అంతే కాకుండా ప్రస్తుత కాలంలో వాట్స్‌అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ యెక్క కార్యక్రమ లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు . ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# జగిత్యాల వార్త



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**నోడల్ ఆఫీసర్ ( అడిషనల్ డిఆర్‌డిఓ ) మదన్ మోహన్**

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల పరిషత్ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల నోడల్ ఆఫీసర్ అడిషనల్ డి ఆర్ డి ఓ మదనమోహన్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అధికారులతో కలిసి మండల పంచాయతీగా కార్యాలయంలో సమావేశం ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు మరియు ఉపాధి హామీ పథకం పై జగిత్యాల నియోజకవర్గం ఇందిరమ్మ ఇండ్ల పంచాయతీ కార్యదర్శులు మరియు క్లస్టర్ ఆఫీసర్స్, ఏ ఈ హౌసింగ్, ట్రైనింగ్ ఎంపీడీఓ లు (బుగ్గారం, వెలగటూరు) తో చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్ , మరియు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ హబ్సి పూర్ గ్రామంలో గురువారం నాడు 92 తెల్ల జాతి పశువులకు 205 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ్మతి సూక్ష్మ్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లెడ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జ్యోతి నరేష్ విశాల్ ఆఫీస్ సబార్డినేట్స్ రాజు అనిత వెంకటమ్మ గంగయ్య రాములు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలి

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**పదోన్నతి బదిలీపై జగిత్యాల జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్ ,అదిలాబాద్ జిల్లాల న్నుడి జగిత్యాల జిల్లా కు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.



## పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు

**జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీ**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో పశు వైద్యా, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి. ప్రకాష్ ఆకస్మికంగా కార్యక్రమ స్థలాన్ని తనిఖీ చేసి పశువుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పశువుల ఉత్పాదకతను తగ్గిస్తాయి. సమయానికి టీకాలు వేయించడం ద్వారా పశువులను రక్షించవచ్చు అని తెలిపారు. రైతులు ప్రభుత్వ ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాధి నిర్మూల నలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సైండ్ల రాకేష్, సహాయక సిబ్బంది రాజేషం, రవీందర్ బాబు, రాజు, రాజశేఖర్ రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

<u>కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:</u>

పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి భువన రెడ్డి యస్.జి.యఫ్. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.సిరిసిల్ల జిల్లా కొత్తపేట గ్రామంలో జరిగిన సిరిసిల్ల



జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నాలుగు జిల్లాల 69వ యస్. జి. యఫ్. అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి భువన రెడ్డి అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది.మహబూబ్ నగర్ జిల్లాలో నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 69వ యస్. జి. యఫ్. బాల బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థిని పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్ లు అభినందించారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

<u>కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:</u>

హాకీకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని,ఈ క్రీడ ద్వారా దేశాల మధ్య సత్సంబంధాలను పెంపొందించుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పాఠశాల చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.దేశంలో ఆవిర్భవించిన ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా చాలామంది అభిమానులు ఉన్నారని చెప్పారు.ఈ క్రీడకు యువత చాలా ఆకర్షితులవుతున్నారని చెప్పారు. క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రంగాలలో అన్ని వనరులను కల్పించి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లాలోని హుజరాబాద్ లో ని జడ్పీహెచ్ ఎస్పాఠశాల మైదానంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి హాకీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎంపిక కావడం విశేషమని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనరని హర్షం వ్యక్తం చేశారు.అండర్ 14 బాలుర విభాగంలో ఏ.కృతిక్ పటేల్, కే.జయంత్, బాలికలు విభాగంలో కే.యుక్త,ఏ.నైనికా రెడ్డి,ఆకుల ఆశ్రిత,అండర్ 17 బాలుర విభాగంలోఏం రితిక్ రెడ్డి,జి.అక్షి త్,అండర్ 17 బాలికలు విభాగంలోకే.సాన్విక,జే.వర్షిక ఎంపికైన వారిలో ఉన్నారని పేర్కొన్నారు. పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అసమాన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# భగవతిలో అవగాహన కార్యక్రమం

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>

కరీంనగర్ భగవతి ఆర్యన్ ట్రీ స్కూల్స్ లో "స్క్రోల్ కంట్రోల్– మొబైల్ అవగాహన కార్యక్రమం" ప్రారంభోత్సవాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మొబైల్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన



అలవాటు చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి చైర్మెన్ రమణ రావు, అకాడెమిక్ డైరెక్టర్ ప్రథాప్ లు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ"టెక్నాలజీ మన అభివృద్ధికి సాధనం, కానీ దానికి బానిసలుగా కాకుండా నియంత్రణతో ఉపయోగించడం నేర్చుకోవాలి" అని సూచించారు.స్క్రోల్ కంట్రోల్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమయపాలన, స్వీయ నియంత్రణ, విలువలతో కూడిన విద్యను ఆచరించే దిశగా ప్రేరణ పొందాలని తెలిపారు.విద్యార్థులు సృజనాత్మక ప్రదర్శనలతో మొబైల్ వ్యసనాన్ని నివారించే సందేశాన్ని అందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ.

<u>శంకరపట్నం, ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలో గురువారం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు లినితిదీ సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, కాలుష్యం,



సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవపట్నం హైస్కూల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, విద్యార్థులు నినాదాలతో ప్రజలకు సందేశం ఇచ్చారు. అనంతరం ఉపన్యాసాలు, నాటకాల ద్వారా మాదకద్రవ్యాల ముప్పు మరియు సోషల్ మీడియా ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల డైరెక్టర్ వి. శ్రీకాంత్, కరస్పాండెంట్ రేణుక, ప్రిన్సిపాల్ కొమరయ్య, లినితిదీ అకడెమిక్ కోఆర్డినేటర్ అంజి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల చైతన్య ప్రయత్నాన్ని అధికారులు తల్లిదండ్రులు అభినందించారు.

# పోలీసుల చొరవతో పోగొట్టుకున్న మొబైల్ యజమానికి చేరింది.

<u>శంకరపట్నం, ప్రభాతవార్త:</u>

శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది చొరవతో ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ గుర్తించి తిరిగి గురువారం అందజేశారు. బాధితుడు ఓదెల కార్తీక్ (ఇప్పలపల్లి గ్రామం) తన మొబైల్ పోగొట్టుకున్న విషయాన్ని దిని।ళి పోర్టల్‌లో నమోదు చేయగా, పోలీసులు ట్రాకింగ్ ద్వారా ఫోన్‌ను గుర్తించారు. గురువారం ఎస్సై శేఖర్‌రెడ్డి మొబైల్‌ను కార్తీక్‌కి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు



ప్రజలకు సూచిస్తూ !! ఎవరైనా తమ మొబైల్ పోయిన వెంటనే దిని।ళి పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా పరికరం గుర్తించబడినప్పుడు తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీసులు సాంకేతిక సదుపాయాల వినియోగంతో ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

# కరీంనగర్ వార్త

# పాడి పరిశ్రమతో రైతులు ఆర్థిక అభివృద్ధి..

## వ్యవసాయ రంగంతో పాటు పాల ఉత్పత్తి పై రైతులు దృష్టి సారించాలి..

## కరీంనగర్ డెయిరి చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

పాడి పరిశ్రమతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కరీంనగర్ డెయిరి చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం మానకొండూరు మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో కరీంనగర్ డెయిరి ఆధ్వర్యంలో జికా కంపెనీ వారు గ్రామ పాల ఉత్పత్తి దారులకు స్టీల్ క్యాన్స్, బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి కరీంనగర్ డెయిరి చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి



విచ్చేసిన చైర్మన్ కు గ్రామ ఎంపీఐ సంస్థ అధ్యక్షురాలు ఆవుల స్వరూప, పాలకవర్గం మహిళలు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పాడి పశువులను రైతులు పెంచుకోవాలన్నారు. వ్యవసాయ రంగంతో పాటు పాల ఉత్పత్తిపై దృష్టి సాధిస్తే రైతులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందవచ్చు అన్నారు. కరీంనగర్ డెయిరి ఆధ్వర్యంలో జికా కంపెనీ వారు శ్రీనివాస్ నగర్ గ్రామ సంస్థకు రూ. 1 లక్ష 70 వేల రూపాయలతో కంప్యూటర్, ఫర్నిచర్, మిల్క్ టెస్టర్స్ ను వారు అందించడం జరిగిందన్నారు. డెయిరి పాల ఉత్పత్తిదారుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ఉత్పత్తిదారులను కరీంనగర్ డెయిరి కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. పాడి రైతులు ప్రైవేట్ డెయి రిలను నమ్మి పాలు విక్రయించి వారి చేతుల్లో మోసపోవద్దన్నారు. అనంతరం చైర్మన్ రాజేశ్వర్ రావు కు గ్రామ సంస్థ అధ్యక్షురాలు, మహిళలు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేఎంపిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పిట్టల సంపత్, కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్, గ్రామ ఎంపీఐ సంస్థ అధ్యక్షురాలు స్వరూప, బీసీయూ ఇంచార్జ్ బాబు, సూపర్వైజర్ జక్కుల కుమారస్వామి, మాజీ సర్పంచులు ఎరుకల భాగ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కున శంకర్, సంస్థ కార్యదర్శి ఆంజనేయులు, పాలకవర్గం,మహిళలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి..

## ఎస్పై యూనస్ ఖాన్

<u>జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:</u>

అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో నిత్యం అనేక చోట్ల సైబర్ నేరగాళ్ల బారినపడి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఇక్క పౌరుడు చక్కటి అవగాహన కల్గి ఉండాలని హుజురాబాద్ ఎస్పై యూనస్ ఖాన్ యువతకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 7గంటల ప్రాంతంలో హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడమైదనంలో అశేశంగా తరలివచ్చిన వాకర్స్ను ఉద్దేశించి ఎస్పై యూనస్ ఖాన్ వారికి అవగాహన కల్పించారు. టెలిఫోన్, సెల్ఫోన్ వినియోగం గురించి స్థానికులకు, వాకర్స్ కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై యూనస్ మాట్లాడుతూ సమాజంలో సెల్ఫోన్ వినియోగం అధిక శాతం పెరిగిపోయిందని అన్నారు. ప్రతి నిమిషం సెల్ ఫోన్లేనిదే ఏ పనిచేయలేకపోతున్నామని, ప్రతి పని సెల్ఫోన్తో లింక్ అయి ఉండడంతో మన సెల్ఫోన్ నెంబర్, మన బ్యాంకు నెంబర్, అధార్, పాన్, పెన్షన్ పౌరసరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా సెల్ ఫోన్ అవసరముంటుందని ఆయన అన్నారు. దాన్ని ఆసరగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు మనకు ఎదో లేనిపోని అశలు చూపించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఎస్పై యూనస్ వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైం, మత్తుపదార్థాలు, డ్రగ్స్ వంటి అంశాలపై యువత, ముఖ్యంగా విద్యార్థినీలకు పూర్తిగా అవగాహన కల్గి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకోరీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని ఆయన అన్నారు. ఎవరికైన గుర్తుతెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి, మీ ఎటిఎం, మీ పిన్ నెంబర్ సివివి, బ్యాంకు ఖాతా ఇతర వివరాలు కోరితే ఎట్టి పరిస్థితుల్లోను ఇవ్వరాదన్నారు. ఎవరైన మీకు లాటరీ తగిలింది. కొంత డబ్బు మీకు చూపించిన ఖాతాలో జమ చేయాలని ఫోన్ కాల్ వచ్చిన, ఏ విధంగానైన మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు కోల్పోతే వెంటనే సమీప పోలీసు స్టేషన్లో సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930, 100కు ఫోన్ చేసి పోలీసులకు ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఎస్పై యూనస్ విజ్ఞప్తి చేసారు. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించుకోవాలని సమాజంలో మహిళల పట్ల, చిన్న పిల్లల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్పైతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మండల యాదగిరి, రీటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కొన్ని రాజిరెడ్డి, వందలాది మంది వాకర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.



# గణేష్ నగర్ గుట్టల్లో డంపింగ్ యార్డు నిర్మాణం వద్దు...

### -- పర్యావరణ పరిరక్షణకు విజ్ఞప్తి

### -- కమిషనర్కు వినతి పత్రం సమర్పించిన నాయకులు

<u>జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:</u>

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ నిర్మాణ ప్రతిపాదనలను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిర్మాణం హుజురాబాద్ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ప్రజా సంఘాల నాయకులు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యకు కలిసి వినతి పత్రం అందజేశారు. హుజురాబాద్ గణేష్ నగర్ గుట్టల్లో వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, హైదరాబాద్ టెండర్ నోటీసు జారీ చేసినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన పరిసర ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యం ఏర్పడి, ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని నాయకులు తెలిపారు. పర్యావరణం దెబ్బతినే ఈ ప్రతిపాదనను అధికారులు గుర్తించి, ప్రజల ఆరోగ్య దుస్థితిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఇటువంటి నిర్మాణాలను రద్దు చేయాలని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్, హైదరాబాద్ కు తగు సిఫారసు చేసి, నిర్మాణం జరుగకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, మెరుపుల రత్నం, ఆకుల సదానందం, కొలిపాక శంకర్, సాగర్, శ్రీనివాస్, కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖాలీద్ హుస్సేన్, సాంబయ్య, దొంత హరికిషన్, రమేష్, వీరస్వామి, ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సీని వెంటనే ప్రకటించి... అమలు చేయాలి...

### -- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

పిఆర్సీని వెంటనే ప్రకటించి... అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. వీణవంక మండల టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని ఎలబాక, చల్లూరు, మామిడాల పల్లి, గంగారం, వీణవంక, ఘన్ముకుల, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని ఉన్నత ,ప్రాథమిక పాఠశాలలో విద్యారంగ సమస్యల పై ఉపాధ్యాయులతో గురువారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పిఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు గడిచినప్పటికి కొత్త కమిషన్ నివేదికను బహిర్గతపరచి పిఆర్సీని ప్రకటించక పోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులకు హక్కుగా రావాల్సిన వివిధ రకాల ఆర్థిక బిల్లులను ప్రభుత్వం సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఆర్థిక బిల్లులు, డిఏ లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు తరగది గది బోధనకు దూరం చేసే రకరకాల శిక్షణను, ఆన్లైన్ కార్యక్రమాలను విద్యాశాఖ రద్దు చేయాలని, పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం డిప్యుటేషన్ పద్ధతిలో టీచర్లను నియమించకూడదని కోరారు. కేజీబివి టీచర్ల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, ఉపాధ్యాయులు టిపిటిఎఫ్ నిర్వహించబోయే ఉద్యమాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటి ఎల్లయ్య, బాధ్యులు చంద్రశేఖర్ రావు, మర్రి అవినాష్ తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చెల్పూర్ హైస్కూల్ విద్యార్థి.. చరణ్ ఎంపిక

<u>జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:</u>

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న క్రీడాత్సోవాలలో 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 17 ఈయర్స్ బాయ్స్ కబడ్డీ విభాగంలో కరీంనగర్ జిల్లా నుండి ఇటీవల జరిగిన కబడ్డీ అంతర్ జిల్లా పోటీలలో చెల్పూర్ బాలుర ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదోవ తరగతి విద్యార్థి గాలిబు చరణ్ అత్యంత ప్రతిభ కనబర్చి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుళ్ల బయ్యారంలో ఈ నెల 8నుండి జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో చరణ్ కరీంనగర్ జట్టు తరుపున ఎంపిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. చిన్ననాటి నుండి గాలిబు చరణ్ పాఠశాలలో చదువుతో పాటు ఆటల పోటీలలో అందులోను కబడ్డీలో ప్రతిభ కనబరుస్తూ వస్తున్నాడని, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాగ, తోటి ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్లు అభినందించారు. చెల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాల గత 15సంవత్సరాలుగా జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలతో పోటి పడుతూ, పదోవ తరగతి ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ జిపిఏ 10/10 80 శాతం మేరకు సాధిస్తూ, జిల్లాలో రెండోవ స్థానంలో నిలిచింది. ఒక మేజర్ గ్రామపంచాయితీలోని ప్రభుత్వ పాఠశాలకు, ఇటు హుజురాబాద్ మండల కేంద్రం నుండి, అటు జమ్మికుంట మండల కేంద్రం నుండి వంద మందికిపై విద్యార్థినీ, విద్యార్థులు ఈ గ్రామీణ పాఠశాలకు వచ్చి ఆంగ్ల మీడియంలో విద్యనభ్యసించడం గర్వకరణం. చెల్పూర్ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామీణ మాజీ సర్పంచులు పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరేళ్ల మహేందర్గౌడ్, మాజీ ఎంపిపి ఇరుముల రాణి సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొలుగురి సరోజన ప్రభాకర్లు చరణ్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసారు.



# విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణి

<u>హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:</u>

హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండలంలోని సిర్సపల్లి బిసి కాలనీ ప్రైమరీ స్కూల్ లో 17 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. మహేందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు గురువారం అందించారు. అనంతరం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గత సంవత్సరం ఇవ్వగా నూతనంగా అడ్మిషన్ పొందిన 6 విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చక్రధర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అమూల్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు ఏ. శ్రీనివాస్, టి. తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘం రెండు కళ్ళ విధానం మానుకోవాలి

### ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి గుర్తింపు సంఘం రెండు కళ్ళ విధానం మానుకోవాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి హితవు పలికారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుర్తింపు సంఘం ద్వంద్వ వైఖరి అవలంబిస్తూ గతంలో లాభాల విషయంలో ముఖ్యమంత్రి పక్కనే ఉండి చెక్కులు ఇచ్చి మరి, బయటికి వచ్చి తాము ఖండిస్తున్నామని అనడం, తాజాగా కార్మికులను తొలగించేందుకు 100 నుండి 150 మస్టర్లకు పెంచిన అంశాన్ని స్వాగతిస్తున్నామంటూ పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత కార్మికుల నుంచి వచ్చిన వ్యతిరేకతను గమనించి ధర్నాలకు పిలుపునివ్వడం వంటి విధానాలు గుర్తింపు సంఘంకు సరికాదన్నారు. స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యాన్ని నిలదీయకుండా బహిష్కరించి బయటికి రావడం వలన ఏం సాధించారని ప్రశ్నించారు. యాజమాన్యం సర్కులర్ ఇస్తే తమ గొప్పతనం అని చెబుతూ, సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వ సంఘం ఆపుతుందని ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. విమర్శించడమే తప్ప చిత్తశుద్ధితో కార్మిక సమస్యల పరిష్కారం కొరకు




పనిచేయడం లేదన్నారు. సొంతింటి కల, పెరిక్స్ మీద ఐటి మాఫీ, మారు పేర్లు, క్యాడర్ స్కీం కమిటీలు ఏమయ్యాయని, మీకు ఇచ్చిన రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసిందని, ఇప్పటికైనా ఎన్నికల్లో గెలిచి సాధించలేమని బుద్ధి తెచ్చుకొని అన్ని సంఘాలు ఐక్యంగా యాజమాన్యంపై పోరాడి కార్మిక సమస్యలను పరిష్కరించుకొని సంస్థకు రావాల్సిన బకాయిలను ఇప్పించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి కొత్త గనుల సాధనకు ముందుండి అన్ని సంఘాలను కలుపుకొని పెద్దన్న పాత్ర పోషిస్తూ జేఏసీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరేపల్లి రాజమోళి, దాసరి సురేష్, వంగల శివరామిరెడ్డి, సానం రవి, పెనుమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ బాలకృష్ణ కమిటీతో కాలయాపన

### ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ ప్రెసిడెంట్ విజయ రాజు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీ వేసి కాలయాపన చేస్తుందని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ ప్రెసిడెంట్ గద్దపాటి విజయ రాజు అన్నారు. దీంతో దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దళిత క్రైస్తవుల కోసం లక్ష గొంతుల కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో గల జాయిన్ న్యూ క్లెఫ్ చర్చిలో మిల్లర్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హోదాను బేషరతుగా కల్పిం చాలని అన్నారు. మతానికి,



కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు క్రైస్తవులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎలక్షన్లలోను సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం విజయ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మేషక్ పాల్, పాస్టర్స్ దివాకర్, ఎన్.అశోక్, లూకా, ఇన్ జమ్ డేవిడ్, మధు అశోక్, సుధాకర్, యేసు రత్నం, అబ్రహం, ఆదిత్య, రవి, మహేష్ తదితరులున్నారు.

## కాంప్లెక్స్ స్థాయి సమీక్షా సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ స్థాయి సమీక్ష గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంఇఓ జింక మల్లేశం హాజరై మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు శాతం పెంచాలని అన్నారు. డిఆర్‌పి రవి మాట్లాడుతూ ఫౌండేషన్ లీటరసీ అండ్ నుమారసీ ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించారు. మిడ్ క్లెన్ టెస్ట్ కోసం విద్యార్థులను సంశిద్ధాత చేయటం, టీచర్ సపోర్ట్ గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రగతిని పెంపొందించడం, యాక్షన్ స్టెప్స్‌ను తీసుకొని పాఠశాలలో కొనసాగించడానికి ఈ సమావేశంలో నిర్ణయించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజు కాంప్లెక్స్‌లోని పాఠశాలల ప్రగతిని ఈ సందర్భంగా ఈ సమావేశంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రామ్ కుమార్, ఉపాధ్యాయులున్నారు.

## సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలపై వినతులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం గత స్ట్రక్చర్ మీటింగ్స్‌లో ఒప్పుకొని అమలు చేయని ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2లోని ఓసిపి 3, వికెపి, సిహెచ్‌పి, బేస్ వర్క్‌షాప్, షవల్ అండ్ డ్రిల్, జిఎం ఆఫీస్, ఏరియా వర్క్‌షాప్‌లలోని హెచ్‌ఓడిలకు ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం వినతులు అందజేశారు. వెంటనే ఒప్పుకున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, జిగురు రవీందర్, అన్నారావు, బి.శ్యాంసన్, జి.సాంబశివ రావు, ఎం.మహేందర్, ఎ.రవికుమార్, బి.సంపత్, ఎం.మహేందర్, బి.రాజు, ఎస్.శంకర్, కె.కుమారస్వామి, టి.రాజసాగర్ తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పత్తిపాక ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను అనుసరించి వరి ధాన్యం



ఎండబెట్టి, పూర్తిగా శుభ్రపరిచి, కొనుగోలు కేంద్రం వద్దకు రైతులు తీసుకువచ్చి కనీస మద్దతు ధరను పొందాలన్నారు. తేమ 17!! కు తగ్గకుండా ఉండేవిధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు, మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం, మాజీ ఎంపిటిసి దండే వెంకటేశం, డైరెక్టర్లు జంగం సతీష్, బైరా రాజమల్లు, మానిటరింగ్ అది. కారి సత్యనారాయణ, ఏఈఓ శ్రీ వాణి, సీఈవో బుచ్చయ్య, కొమ్మ రాజేశం, గాండ్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు గ్రామస్తులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## 15 రోజుల్లో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త



15 రోజులలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న మానసిక దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం పనులను, కేంద్రీయ డ్రగ్ స్టోర్ కేంద్రీయ మందుల గిడ్డంగి కేంద్రం లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుల్తానాబాద్ లో నిర్మాణమవుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి 15 రోజులలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధాశ్రమ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల పాఠశాలలో అడ్మిషన్ కోసం 40 మంది పిల్లలు వచ్చిన నేపథ్యంలో తల్లితండ్రులతో సంప్రదిస్తూ రెగ్యులర్గా పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చూడాలని, పిల్లలకు అవసరమైన బోధన సామాగ్రి, ఆట వస్తువులు సిద్ధం చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, స్టోర్ ఫార్మసి సిబ్బంది శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా పోటీలకు కళాకారులు ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



కోల్ ఇండియా కల్చరల్ పోటీలకు సింగరేణి ఆర్జీ 1, 2 కళాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 4, 5 తేదీల్లో సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీలు మందమర్రిలోని సిఈఆర్ క్లబ్‌లో జరిగాయి. ఈ పోటీల్లో ఆర్జీ 1, 2 కళాకారులు క్లెట్ సాంగ్ విభాగంలో ధార సుశీల, గిటార్ విభాగంలో దుర్గా కోటే, మోత్ ఆర్గాన్ విభాగంలో అదిల్ మహమ్మద్, ఖవ్వాలి గ్రూపు విభాగంలో సాన జలపతి, పుల్యాల సతీష్, పొన్నాల శంకర్, నోవా శ్యాం, కనకం రమణయ్య, బంభక్ రాకేష్, బోయిని రాజారాం, పులిపాక ప్రేమ్ కుమార్‌లు మంచి ప్రతిభ కనబరిచి, కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మందమర్రి జిఎం రాధాకృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన కళాకారులను ఆర్జీ 1, 2 జిఎంలు డి.లలిత్ కుమార్, బండి వెంకటయ్య, స్పోర్ట్స్ సూపర్వైజర్లు రమేష్, నరేందర్ రెడ్డి అభినందించారు.

## మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ఆవిష్కరించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం సమీకృత కలెక్ట రేట్‌లోనే తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, మెడ్ వాయిసెస్ మ్యాగజెన్ కో ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సింగిల్ విండోను సందర్శించిన మహారాష్ట్ర విద్యార్థుల బృందం

**దేశంలోనే చొప్పదండి సహకార సంఘం అగ్రస్థానం**

**క్షేత్రస్థాయి మధ్యాహ్నం కోసం వచ్చిన యూనివర్సిటీ విద్యార్థులు**

**వివరాలను వెల్లడించిన చైర్మన్ వెల్మ మల్లారెడ్డి**





**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మహారాష్ట్ర లోని పూణే లోని వైకుంఠ మేత జాతీయస్థాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్మెంట్ విద్యార్థులు సందర్శించారు. సహకార రంగంలో వృత్తిపరమైన విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించే లక్ష్యంతో, పూణేలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్ జిమెంట్ నుండి వచ్చిన విద్యార్థుల బృందం .సహకారంలో స్పెషలైజేషన్ కోర్సు చదువుతున్న 23 మంది విద్యార్థులు, డా. బి. కిషోర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్)తో సహా మొత్తం 25 మంది బృందం ఈ పర్యటనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, చొప్పదండి సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి విద్యార్థులకు సంఘం కార్య కలాపాలు, పనితీరు, రైతులకు అందిస్తున్న సేవలు సంఘం అభివృద్ధి గురించి వివరించారు. సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు ఎరువులు విత్తనాలు, పురుగుమందుల పంపిణీ, మార్కెటింగ్ మద్దతు ఇతర వ్యవసాయ సంబంధ సేవలను ఆయనవివరించారు.రైతుల సంక్షేమం, గ్రామీణ సమాజ అభివృద్ధిలో పీఏసీఎస్ పాత్రను సభ్యులకు రైతులకు చేకూరుతున్న ప్రయోజనాలను ఆయన నొక్కి చెప్పారు.ఈ సందర్శన విద్యార్థులకు సహకార సంఘాల కార్యకలాపాలు, వాటి నిర్వహణ, గ్రామీణ మరియు సహకార రంగాల అభివృద్ధిలో వాటి పాత్ర గురించి ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించింది. భవిష్యత్తులో వారి వృత్తి జీవితంలో ఈ జ్ఞానం ఎంతగానో ఉపయోగ పడుతుందని మల్లారెడ్డి ఆకాంక్షించారు. జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు మాట్లాడుతూ దేశంలోని సహకార సంఘాలలో చొప్పదండి సహకార సంఘం గత నాలుగు సంవత్సరాలుగా జాతీయస్థాయిలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును సాధించిందని, దీనికి సంఘ అధ్యక్షులు పాలకవర్గ సిబ్బంది రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహకార సంఘం అంటే ఏంటి సహకార సంఘ చట్టాలు వాటి యొక్క ప్రాముఖ్యత,రైతులకు సహకార సంఘాల ద్వారా ఏ ఏ సేవలు అందుతాయి తదిత వివరాలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వ రంగ ఉద్యోగాలకే కాకుండా ఇలా ఒక గ్రూప్ ఆఫ్ సొసైటీ ఏర్పాటు చేసుకొని లేదా సొంతంగా వ్యాపారాలను చేసుకుంటూ పలువురికి ఉపాధి కల్పించేలా ఎదగాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మొద్దం మహేష్ గౌడ్ పాలకవర్గ సభ్యులు గుర్రం ఆనంద్ రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి నాంపల్లి మల్లయ్య, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి రైతులు రవీందర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న భక్తులపై భారం పడితే ఊరుకునేది లేదు

**ఆర్జిత సేవల చార్జీలను తగ్గించాలని బిజెపి డిమాండ్**



**మల్యాల, ప్రభాతవార్త** తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పెంచిన ఆర్జిత సేవల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని మల్యాల మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు, ఈ మేరకు గురువారం కొండగట్టు ఆలయ సూపరిండెంట్ సునీల్, హరిహరనాథులకు మండల బిజెపి పక్షాన వినతి పత్రం అందజేశారు, కొండగట్టు అంజన్న ఆలయానికి స్వామివారి దర్శనానికి వచ్చే వారిలో అధికంగా సామాన్య భక్తులు వస్తారని వారిపై స్వామివారి సన్నిధిలో జరిగే వివిధ సేవలపై చార్జీల భారం మోపడం సరికాదని, ముందుగా ఆలయానికి వచ్చే భక్తులకు కనీసం సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు, ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇక్కడ ముఖ్యంగా మూత్రశాలలు, సరైన వసతి గృహాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని, కోనేటిలో కనీసం వారానికి ఒకసారైనా నీటిని విడుదల చేసి శుభ్రపరచాలన్నారు, ఆలయ అభివృద్ధికి తాము కూడా సహకరిస్తామని, భక్తులం పై భారం మోసే విధంగా చార్జీలు పెంచితే ఉపేక్షించేది లేదని, ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే బిజెపి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, బల్వంతపూర్ మాజీ ఎంపిటీసీ సంఘం రవి, నాయకులు బో ట్ల ప్రసాద్ ,బొబ్బిలి వెంకటస్వామి, కోను శ్రీనివాస్ కొ క్కేర మల్లేశం ,గౌతమ్ బండారి రాజు, నీలం రవి ,నక్క ఆనందం ,రాఘవేంద్ర, జిల్లా రమేష్ పాల్గొన్నారు

# హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-- మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్**

**కమలాపూర్, ప్రభాత వార్త:** సర్పంచ్, ఎంపిటిసిలు, ఎంపిపి లను గెలిపించి ఇవ్వండి... హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శనిగరం, దేశరాజుపల్లి, శంభునిపల్లె, గోపాల్‌పూర్, మాదన్నపేట, గూడూరు, కమలాపూర్, జమ్మికుంట, మడిపల్లి, శ్రీరాములపల్లి గ్రామాలతో పాటు పలువురు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 25 ఏళ్ళలో ఎంపి, ఎమ్మెల్యే, స్థానిక సంస్థల ఎన్నికలు ఏదైనా గెలుపు మాదే ఉండేదని, 2021 తర్వాత నేను ఇక్కడకు రాకుండా ఉండేందుకు కేసీఆర్ అనేక చిల్లర ప్రయత్నాలు చేశారని, అప్పుడు గెలిచిన తర్వాత సంవత్సరానికి మీటింగ్ పెట్టి అవహేళన చేశారని, కాంగ్రెస్ ను గెలిపించి రెండేళ్ళు అయినా మీరేం చేశారని ధర్నాలు చేసే చిల్లర పని నేను చేయనని, చెరపకురా చెడేవు అన్నట్లుగా... ఈరోజు వారి బ్రతికేందో, ఆ నాయకుల గతి ఏందో ప్రజలందరికి అర్థమైందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ నుండి మనం చేసిన ఉద్యమంతో దేశమే గజ్జుమన్నదని, ఫైరింగ్ చేస్తామన్నా కూడా ఒక్కరు కూడా కదలలేదని, తెలంగాణ ఉద్యమంలో దేశానికే గుణపాఠం నేర్పిన గడ్డ హుజురాబాద్ గడ్డ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎట్లా కొట్లాడేమో హైదారాబాద్ లో ఉన్న సమస్యల మీద కూడా అలాగనే కొట్లాడుతున్నానని, హైదరాబాద్ లో సమస్యల మీద కూడా పోట్లాడుతుంది మీ బిడ్డనే అన్నారు. మీరు స్థానిక ప్రజాప్రతినిధులను గెలిపించి ఇవ్వండి... మీకు అన్ని పనులు చేసి పెట్టే బాధ్యత నాది అని, గ్రామాలు వల్లకాడు కావద్దని, దిక్కులేని పక్షి లెక్క ఉండవద్దని, మీ దిక్కును నేను ఉన్నానని, మర్చిపోవద్దని అన్నారు. గ్రామాల వారీగా, మండలాలు వారిగా కమిటీలు వేసుకోని స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమాయత్తం కావాలని కోరారు. నేను ఉన్నప్పుడు దళిత బంధు డబ్బులు వచ్చాయి తప్ప మళ్ళీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి రాలేదని, చైతన్యానికి మారుపేరు హుజురాబాద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు పబ్బు సతీష్, అరవింద్, బండి కళాధర్, బిజెపి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## మక్క రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

**ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కల కొనుగోలుకు అనుమతి**

**ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్**



**చొప్పదండి ప్రభాతవార్త :** మక్క రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మరో సానుకూల నిర్ణయం తీసుకుందని చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ తెలిపారు. ఇప్పటివరకు ఎకరానికి 18 క్వింటాళ్ల వరకే మక్కలను కొనుగోలు చేస్తుండగా, ఇప్పుడు ప్రభుత్వం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చిందని ఆయన చెప్పారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు పరిమితి పెంచినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 125 కొనుగోలు కేంద్రాల ద్వారా 23,131 టన్నుల మక్కలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. మక్కల మార్కెట్ ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి రూ.2400 కోట్ల వరకు వ్యయం చేస్తూ రైతులను ఆదుకుంటోందని తెలిపారు. కేంద్రం కొనుగోలు చేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల మద్దతుగా నిలబడిందని చైర్మన్ వివరించారు. "రైతు చెమట వృథా కాకూడదు అన్న ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇప్పుడు ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేయడం వల్ల రైతులకు నిజమైన ఊరటనందుతుంది" అని చైర్మన్ తెలిపారు. మక్కల కొనుగోలు పరిమితి పెంచడానికి కృషిచేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## రేడియేషన్ భయం అవసరం లేదు

**ఎన్పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఈ బి. సుదర్శనం**



**కథలాపూర్, ప్రభాతవార్త :** విద్యుత్ సబ్‌స్టేషన్ల వలన రేడియేషన్ ఉత్పత్తి కాదని ప్రజలకు, వినియోగదారులకు, రైతుల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని ఎన్ పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఈ బి. సుదర్శనం అన్నారు. ఇటీవల కథలాపూర్ శివారులో నిర్మాణంలో ఉన్న టీజీ ట్రాన్స్ కో 220/132కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పనులపై కొందరు చేసిన ఆందోళనలకు స్పందించిన ఎస్ఇ సుదర్శనం సబ్ స్టేషన్ నిర్మించాల్సిన స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ల వలన ఎలాంటి రేడియేషన్ ఉత్పత్తి కాదని, ప్రజలకు, వినియోగదారులకు, రైతుల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని తెలిపారు. "విద్యుత్ ప్రసార వ్యవస్థల్లో ఉండే మాగ్నెటిక్ ఫీల్డ్ స్థాయులు అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తిగా లోబడి ఉంటాయని, రేడియేషన్ అనేది పూర్తిగా అపోహ మాత్రమేనని వెల్లడించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన తరువాత రుద్రంగి, కథలాపూర్, మేడిపల్లి, భీమారం, కోరుట్ల మండలాల పరిధిలోని గ్రామాలకు, పట్టణాలకు రైతాంగానికి స్థిరమైన విద్యుత్ సరఫరా లభిస్తుందని ఎస్ఈ సుదర్శనం వివరించారు. అంబారిపేట సబ్ స్టేషన్ పరిధిలో పోతారం గ్రామానికి నూతన 11కేవీ బ్రేకర్ ఎన్ పీడీసీఎల్ ఎస్ఇ బి. సుదర్శనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**మద్యం సేవించి,నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:





ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సహకరించాలని వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి అన్నారురోడ్డు ప్రమాదాలను నివారించేందుకు,వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు.నిరక్ష ్యంగా వాహనాలు నడపడం,కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం ,కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భాల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని,ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలనీ,పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని,మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ నిరక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు.ఈసమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు, హెవీ వెహికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిరథోత్సవం గురువారం శోభాయమానంగా జరిగింది. ఆధ్యాత్మిక చింతన, భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథోత్సవ వేడుకలు మార్మోగాయి. అందంగాఅలంకరించిన రథంపై ఉంచిన స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతోస్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరాచౌక్ అక్కడి నుండి స్వామి వారి రథం కోవెళకు చేరింది. ఈకార్యక్రమంలో ఎంపీసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్, గండినారాయణ, నర్స రెడ్డి, గంగాధర్లతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శుభ పరిణామం

**పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచాలి**

**బిజెపి ఇన్చార్జి చెన్నమనేని వికాస్**

చందుర్తి అక్టోబర్ 6 ప్రభాత వార్త:





ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి చేన్నమనేని వికాస్ ఉచితంగా సైకిళ్ల ను పంపిణీ చేయడం శుభపరిణామమని బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాసరావు అన్నారు.చందుర్తి మండలంలోని చందుర్తి, మల్యాల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బిజెపి నాయకులు, చెన్నమనేని వికాస్ రావు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని మోదీ కానుక పేరుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 20వేల సైకిళ్ల ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి పిల్లలకు ఈ విద్యా సంవత్సరం ఎంతో ముఖ్యమైనదని పాఠశాలకు కాలినడకన వచ్చే పిల్లలు సమయానికి పాఠశాలకు చేరకుండా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన బండి సంజయ్ ఇంతటి అద్భుతమైన నిర్ణయాన్ని తీసుకొని సైకిళ్ల పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు...విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ మాత్రమే కాకుండా పదవ తరగతి పరీక్ష ఫీజును కూడా తానే చెల్లిస్తానన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఉత్తమ ఫలితాలతో గిఫ్ట్ అందించాలని విద్యార్థులకు సూచించారు...ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొకేలే విజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, సిరికొండ శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షులు రాజశేఖర్, కౌన్సిల్ మెంబర్ పోశెట్టి రాకేష్ మండల ప్రధాన కార్యదర్శులు, మర్రి మల్లేశం, గంగరాజు, మండల ఉపాధ్యక్షులు, లోకోజి సతీష్, గడిగొప్పుల జీవన్,నాయకులు, చిలుమల హనుమయ్య చారి సాగర్ మేడిశెట్టి సిరి నరేష్, మల్లేశం,తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ రాధాబాయి**

రుద్రంగి ప్రభాత వార్త:



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆర్డీఓ రాధాబాయిఅధికారులకు సూచించారు. రుద్రంగి మండల కేంద్రంలోని సొసైటీ, వ్యవసాయ మార్కెట్ యార్డ్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ రాధాబాయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీసంచులు, లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వరిధాన్యమును మ్యాచర్ను పరిశీలించి ధాన్యం సేకరణలో రైతులకుఎలాంటి ఇబ్బందులు గురి చేయవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్పుష్పలత, ఆర్ శ్యామ్, డీసీఎంఎస్ ఇంచార్జ్ గడ్డం స్వామిలతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

చందుర్తి నవంబరు 6: ప్రభాతవార్త

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎర్రం హేమ 9వ తరగతి విద్యార్థిని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జితేందర్ గురువారం తెలిపారు. కొత్తపల్లి లో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 హ్యాండ్ బాల్ బాలికల విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ప్రాతినిథ్యం వహించింది. ఈ పోటీల్లో విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 7 నుండి 9 వరకు కొస్గి నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిందని వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్ తెలిపారు. విద్యార్థిని



రాష్ట్ర స్థాయి లో ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు బాల్ రెడ్డి శ్రీనివాస్, లక్ష ్మణ్, పావని, మహేష్,బన్నాజీ, ఈగ శ్రీనివాస్, మంద శ్రీనివాస్, కార్తీక్, సాగర్, అశోక్,గ్రామస్తులు అభినందించారు.

## లారీని డీకొని యువకునికి తీవ్ర గాయాలు

మంథని రూరల్ ప్రభాతవార్త :

లారీని డీకొని యువకునికి తీవ్ర గాయాలు అయినా ఘటన మంథని పట్టణం గంగపురి వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుగుంది మంథని పోచమ్మ వాడకు చెందిన లక్కకుల సంతోష్ (35) గంగపురి వద్ద పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా మంథని నుండి పెద్దపల్లికి వెళ్తున్న లారీ గంగపురి వద్ద యువకుడ్ని ఢీకొట్టింది తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు**

**మంథని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంద సృజన్**

మంథని ప్రభాతవార్త:



ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాత్కాలిక ఉపశమనం కోసం ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించవద్దని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి పిహెచ్సిలో అందించే మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గద్దలపల్లి పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంద సృజన్ అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 11 సబ్ సెంటర్లు ఉన్నాయ అని వాటిలో మంథని 1, మంథని 2, మంథని 3, గుంజపడుగు, గద్దలపల్లి, నాగారం, ఎక్లాస్పూర్, ఆరెంద, అడవి సోమనపల్లి, చిల్లపల్లి, పుట్టపాక, సబ్ సెంటర్లు ఉన్నాయనీ తెలిపారు. ఎంఎల్ఎఫ్ హెచ్ లు ఏఎన్ఎంలు సబ్ సెంటర్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. 15 మంది ఏఎన్ఎంలు, 56 మంది ఆశా వర్కర్లు ఉన్నారని ప్రతి మంగళవారం గద్దలపల్లి పీహెచ్సీలో ఆరోగ్యం మహిళ తో పాటు గర్భిణీ స్త్రీలకు హెల్త్ చెకప్ అదే విధంగా ప్రతి సోమవారం



ఏఎంసి మహిళలకు సేవలు, ప్రతి గురువారం వృద్ధులకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు . మొబైల్ వ్యాన్ ద్వారా టీబీ వ్యాధిగ్రస్తులకు ఎక్స రే నిర్వహిస్తు వారికి మందులు అందిస్తూన్నామని తెలిపారు. గద్దలపల్లి పిహెచ్సి పరిధిలో 70 వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి క్రమం తప్పకుండా ఆశ వర్కర్ల ద్వారా మందులు సరఫరా అందిస్తున్నామని తెలిపారు. అదే విధంగా నెబిలైజర్స్, ఆక్సి జన్స్ ఆస్తమా వ్యాధిగ్రస్తులకు మెడిసిన్ అందుబాటులో ఉన్నాయన్నారు. రక్త పరీక్షలు కిడ్నీ ఊపిరితిత్తులు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హాస్పటల్లో ఇద్దరు డాక్టర్లు స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటున్నారని, ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకుడు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**◆స్ఫూర్తి మానసిక పాఠశాలకు నిత్యవసర సరుకుల అందజేత.. పండ్ల పంపిణీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర నాయకుడు నల్లా మనోహరరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు అలువోజు రవితేజ, చొప్పరి మహేష్ స్థానిక స్ఫూర్తి మానసిక పాఠశాలకు నిత్యవసర సరుకులు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లా ఫౌండేషన్ సభ్యులు వేల్పుల చంద్రకుమార్, ఎస్కె బషీర్, అర్మాన్, శ్రీను, చారి, రాకేష్, అనిల్, రమేష్ తదితరులున్నారు.

## గ్రూప్ 2 అధికారిగా ఉద్యోగం సాధించిన బోగ సతీష్‌కు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

గ్రూప్ 2 పరీక్షలో 331వ ర్యాంక్‌తో అర్హత సాధించి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ డిపార్ట్మెంట్ కరీంనగర్ కార్యాలయంలో అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారిగా ఉద్యోగం సాధించిన బోగ సతీష్ సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్తున్న సందర్భంగా తోటి ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు ఆత్మీయ వీడ్కోలును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గజమాల వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, అదనపు మేనేజర్ ఎల్. వినాయక్, ఎఐటియుసి ఫిట్ కార్యదర్శి డి. తిరుపతి రావు, టిబిజికెఎస్ నాయకులు అల్లం తిరుపతి, ఐఎన్‌టియుసి నాయకులు రమేష్ రావు, కొండాల్ రెడ్డి, రామచంద్ర రావు, రఘునాథ్, రత్నం, వెంకటరమణ, భోగ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ రంగ కార్మికులకు మరణ ఉపశమన సహాయం పెంపు

**సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమలత**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

భవన నిర్మాణ రంగ కార్మికులకు మరణ ఉపశమన సహాయం పెంపు చేయడం జరుగుతుందని సహాయ కార్మిక అధికారి ఎం. కే. హేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన, నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్ కార్డు పొంది ఉన్న కార్మికులకు, ఇదివరకు అందించే ప్రమాద మరణ ఉపశమనం/సహాయం (ఆరు లక్షల రూపాయలు, దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయల ను కలిపి మొత్తం పది లక్షల రూపాయలకు, సాధరణ మరణ ఉపశమనం/సహాయం ఒక లక రూపాయలు, దహన సంస్కారాల ఖర్చు 30,000/ను కలిపి మొత్తం రెండు లక్షల రూపాయలకు)కు పెంచడం జరిగిందని అన్నారు. ఈ రెండిటిని కేంద్ర భీమా నియంత్రణ అభివృద్ధి అధారిటీ మార్గదర్శకాలు పాటించే మధ్యవర్తి సంస్థ ద్వారా అమలు పర్చడం జరుగుతుంది. భవన, నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్ కార్డు పొంది ఉన్న కార్మికులకు, తెలంగాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించబడుతున్న వివాహ సహాయం, ప్రసూతి ప్రయోజనాల ద్వారా అందే 30,000/ రూపాయలు పొందుటకు సంబంధిత పత్రాలు జత చేసి, మీ సేవా ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి అట్టి దరఖాస్తును సమీప కార్మిక శాఖ కార్యాలయంలో అందించాలని అన్నారు.

## అవార్డు అందుకున్న సురభి శ్రీధర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు డాక్టర్ సురభి శ్రీదర్ నంది అవార్డు అందుకున్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసింది. బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ముషీరాబాద్‌లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా సురభి శ్రీధర్ ఈ అవార్డును అందుకున్నారు. సురభి శ్రీధర్‌కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



మంథని వార్త



## సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండటం అవసరం

**ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్**

ముత్తారం, ప్రభాతవార్త:



పెరుగుతున్న ఆధునిక సాంకేతికత నేపథ్యంలో అదే స్థాయిలో సైబర్ మోసాల కూడా జరుగుతున్నాయని, ఈ మోసాల పట్ల అవగాహన కలిగి ఉంటే వాటి మోసపోకుండా ఉండవచ్చని ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్ సూచించారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో సైబర్ క్రైమ్స్‌పై 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకో కొత్త రకంతో సైబర్ నేరాగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల జరిగే తీరుపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవగాహన కలిగి ఉండటం వల్ల వాటి బారీన పడకుండా అప్రమత్తంగా ఉండవచ్చని తెలిపారు. తెలియని లింకులు, యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని, ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఇప్పలపల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఇప్పలపల్లి (రామకృష్ణాపూర్) గ్రామ కాంగ్రెస్ యూత్ కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, గ్రామ కమిటీ ఎన్నిక ఇన్‌చార్జి బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సిద్దుల అనిల్, ఉపాధ్యక్షులుగా కలెగూర సాగర్, ప్రధానకార్యదర్శిగా సోగులు రమాకాంత్, కార్యదర్శిగా నస్పూరి సాయికుమార్, కోశాధికారిగా తాళ్ళపల్లి ప్రశాంత్, అధికారప్రతినిధిగా గుంజపడుగు అమృతేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా చొప్పరి నిఖిల్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా దండే విష్ణువర్ధన్, తనే ప్రవీణ్, మట్ట నరేందర్, నస్పూరి నవీన్, ఉప్పు యశ్వంత్, జంగేటి లక్ష్మణ్, తనే సాయికుమార్, గంగాధరి గణేష్, కొండిల సిద్దు, తనే రాకేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఎఐసిఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఎఐసిఎఫ్) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్ నియమితులయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో గల చర్చిలో గురువారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎఐసిఎఫ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దపాటి విజయ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎఐసిఎఫ్ కోఆర్డినేటర్‌గా పల్లె శాంతిరాజును నియమించారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేటకు చెందిన పల్లె శాంతిరాజ్ కుల మతాలకు అతీతంగా విభిన్నమైన సామాజిక కార్యక్రమాలు చేస్తూ 23 సార్లు తన రక్తాన్ని దానం చేసిన సామాజిక కార్యకర్తగా ఉండడం వల్ల తన సేవలను గుర్తించిన నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన విజయరాజుకు పల్లె శాంతిరాజ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో గ్లోరియస్ మైటీ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చి లో గురువారం ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల గందుల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా చిగిరి రాయలింగు, సాగర్ , ప్రధాన కార్యదర్శిగా గజ్జెల సమూయేలు, సహ కార్యదర్శిగా ఇరుగురాల సైమన్, కోశాధికారిగా వింజమూరి సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులుగా మొలుగురి రమేష్ ,మ్యాక మహేష్ , బి సీమోను, గౌరవ అధ్యక్షులు మహంకాళి మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్ ,ట్రెజరర్ విరిగిరాల చంద్ర నీలయ్య తిమోతి , జాయింట్ సెక్రటరీ దూలూరి



ప్రసాద్ , మీడియా కో కన్వీనర్ ఆరెల్లి యదిద్య ,పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బుగ్గారం ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని గోపులాపూర్, యస్వంతరావుపేట్ గ్రామాలలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాలను ధర్మపురి మార్కెట్ కమిటి చైర్మన్ చిలుముల లావణ్య -లక్ష్మణ్,బుగ్గారం తహసీల్దార్ భూమేశ్వర్,ఏపీఎం రమాదేవి ప్రారంభిచారు కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అల్గొన్నారు ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ మాయిత్సర్ వచ్చిన వడ్లను ఎటువంటి కటింగ్ లేకుండా కొనాలని,ఎటువంటి సమస్యలు ఎదురైనా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు,రైతులకు సూచించారు. వారితో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ రావు,అధికారులు,మాజీ సర్పంచులురామారావు,సత్యనారాయణ రావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,బీర్పూరి తిరుపతి,కండ్లె మదన్,బండారి మహేష్, సమీద్,గైని శ్రీను,ఐకేపీ సిబ్బంది,రైతులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్పై ఎం కృష్ణసాగర్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పై ఎం కృష్ణసాగర్ రెడ్డి అన్నారు. సైబర్ జాగృకత దివస్ సందర్భంగా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇటీవల కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమ్, ఏపీకే ఫైల్స్, ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డిపి ఫేక్ ఫొటోస్ అంటూ కొత్త కొత్త విధానాల ద్వారా జరిగే సైబర్ నేరాల పై గ్రామ ప్రజలు,యువతకు అవగాహన కల్పించారు.అనుమానిత వ్యక్తుల కు వ్యక్తి గత,బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దన్నారు. ఓటీపీలు వచ్చాయని వాటిని చెప్పాలని సైబర్ నేరస్థులు బోల్తా కొట్టిస్తారని చెప్పారు. అన్ని విషయాలను గమనించి అనుమానం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## హనుమాన్ విగ్రహాన్ని సరి చేయాలంటూ దేవస్థానం అధికారులకు వినతి

ధర్మపురి, ప్రభాతవార్త



సి సి రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని కోనేరు వద్దగల హనుమాన్ విగ్రహం పై కాంక్రీట్ తో నింపారని, హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా కాంట్రాక్టర్ వ్యవహరించారని, వెంటనే విగ్రహాన్ని సరిచేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బిజెపి నాయకులు శ్రీ లక్షీ ్మనరసింహస్వామి దేవస్థానం అధికారులకు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రంలో పలు వీధుల్లో దేవుళ్ళ విగ్రహాలు ఉన్నాయని, అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు విగ్రహాల విషయంలో జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. కోనేరు వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం భుజాల వరకు కాంక్రీట్ తో నింపినప్పటికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించడం లేదని, ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపించారు. అధికారులు స్పందించి, విగ్రహం చుట్టూ ఉన్న కాంక్రీట్‌ను తవ్వించి, ఎప్పటిలాగా భక్తులు హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించుకునేలా సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు కస్తూరి రాజన్న , వెలగందుల బుచ్చన్న, అల్లం ప్రసాద్,బిజెపి నాయకులు గాజు భాస్కర్, తిరుమందాస్ సత్యనారాయణ, సికిందర్,కలకోట రాజు, రాయిల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి.. లేకుంటే సమ్మెకు పిలుపు నిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల పెండిరగ్ సమస్యలను పరిష్కరించాలని,లేకుంటే సమ్మెకు పిలుపు నిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను హెచ్చరించారు. సింగరేణిలో కార్మికుల పెండిరగ్ సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆద్వర్యంలో గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపి 5లలో ధర్నాలు నిర్వహించి అధికారులకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాలను గురువారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో పెండిరగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం కృషి చేస్తున్నప్పటికీని కొన్ని కార్మిక సంఘాలు గనులపై ఎఐటియుసిపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని చేస్తున్నాయని, అలాంటి సంఘాలను కార్మికులు నమ్మవద్దని అన్నారు. ఎప్పటికైనా కార్మికుల పక్షాన పోరాడే ఏకైక సంఘం ఎఐటియుసి అని, కార్మికుల సమస్యలపై గుర్తింపు సంఘం పిలుపునిచ్చే పోరాటాలకు కలిసి రావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, కె.శ్రీనివాసరావు, సయ్యద్ సోహేల్, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, గండి ప్రసాద్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, గొడిశల నరేశ్, బండి మల్లేష్, రెడ్డి వెంకట స్వామి, ఇజ్జగిరి రాజు, దాసరి శ్రీనివాస్, దాసరి అనిల్, వేముల అశోక్ తదితరులున్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ధర్మపురి,ప్రభాతవార్త



విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఉదయ్ కుమార్ అన్నారు. సైబర్ జాగరుకత్ దివస్ సందర్భంగా ధర్మపురి పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పలు విధాలుగా మోసానికి పాల్పడతారని, వారి పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలని వివరించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు జాగ్రత్తగా వాడాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు పార్ట్ టైం జాబ్స్ కల్పిస్తామని నేరపూరితమైన లింకులు వాట్సప్ కు పంపిస్తారని వాటిని ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయకూడదని, అలాగే ఏకేపీ పేరుతో నేలపూరితమైన ఫైళ్లు పంపిస్తారని, డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి డబ్బులు కాజేస్తారని, వీటన్నింటి పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె లక్షీ ్మ , కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

**పెగడపల్లి, ప్రభాతవార్త:**మండలంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ గురువారం సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ పై జాగ్రత్తలు వహించాలని, ఫోన్ కు అనుమానస్పద వ్యక్తుల కాల్ వచ్చినా మాట్లాడవద్దని,వాట్సాప్, మెసేజ్ లింకులు ఓపెన్ చేయ వద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాల వలలో పడి ఇబ్బందులు పడద్దని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి మీనాక్షి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మొలకెత్తిన ధాన్యం తూకం వేయాలి

ఆర్డీవో రాధాబాయి

**చందుర్తి నవంబరు 6 ప్రభాతవార్త** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షంతో తడిసి మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఆర్డీవో రాధాబాయి సూచించారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు రామన్నపేట, తిమ్మాపూర్, ఆసిరెడ్డిపల్లి, నర్సింగాపూర్,మూడపల్లి గ్రామాల్లోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో రైతులను ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. రైతులు మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. లారీల కొరత ఉన్నదని చెప్పారు. లారీలు మూడు నాలుగు రోజులకు ఒకసారి వస్తున్నాయని రైతులు వాపోయారు. కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా కేంద్రాల నిర్వహకులు టార్పలీన్ కవర్లు కప్పి భద్రపరచాలని నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట తహసిల్దార్ భూపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు, ఆర్ఐ లు శ్రీనివాస్, మహేందర్ ఐకెపి సిబ్బంది ఉన్నారు.



# ఎస్‌సి సంక్షేమ వసతి గృహాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరుపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఎస్‌సి సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను భర్తీ



చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ పోరులో.. కాంగ్రెస్ పార్టీ గెలుపు.. నల్లేరుపై నడకే..

■ ఒడితల ప్రణవ్

■కాంగ్రెస్ పక్షాన హుజురాబాద్ నేతల విస్తృత ప్రచారం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి పట్టంకట్టి ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలు ఎవైన గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని హైద్రాబాద్ మహానగరంలోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయ డంకా మోగిస్తాడని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అశాభవం వ్యక్తం చేసారు. గురువారం జూబ్లిహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి ఒడితల ప్రణవ్ తిరుమల, తిరుపత దేవస్థానం మాజీ సందానకర్త, రాష్ట్ర దళిత సంఘాల నాయకులు దొంత రమేష్‌లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సుడిగాలి పర్యటన చేసారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండు వందల కోట్ల పైచిలుకు ప్రత్యేక నిధులు ప్రభుత్వం కేటాయించి జూబ్లిహిల్స్ అభివృద్ధికి చిత్తశుద్ధి నిరూపించిందన్నారు. రేపు రానున్న 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని, ఈ దఫా మూడు సంవత్సరాలలో జూబ్లిహిల్స్ ప్రాంతానికి



మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలోని పేద, బడుగు వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు సంక్షేమ పథకాలతో పాటు అన్ని పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా ఇక్కడ పనిచేస్తుందన్నారు. జూబ్లిహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అ నియోజకవర్గంలో సబ్బండ వర్గాలకు అండగా నిలిచి, ఆయన కుటుంబం చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతున్నాయని ప్రణవ్ అన్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నల్లేరుపై నడకేనని, కాంగ్రెస్ పార్టీ నేతలు పడుతున్న శ్రమ అత్యంత మెజార్టీ సాధనే లక్ష్యంగా ప్రచారం చేయడం జరుగుతుందని ఒడితల ప్రణవ్ తేల్చిచెప్పారు. ఈ ప్రచారంలో హుజురాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పలువురు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

⦿జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి

⦿ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

⦿తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం

11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. అందుబాటులోకి తీసుకురావాలితంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసీల్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని





సూచించారు. అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం, హౌసింగ్ పీడీ శంకర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మండల జలగం ప్రవీణ్, ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దిన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కోతి... భీతి

▶దాడులకు తెగబడుతున్న వానరాలు

▶భయ బ్రాంతులకు గురవుతున్న ప్రజలు

▶నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



అడవులు అంతరించిపోవడం, ఆహారం లభించకపోవడంతో వానరాలు జనారణ్యంలో సంచరిస్తున్నాయి. మానవులతో పాటుగా కలిసి పల్లెల్లో వానరాలు జీవనం సాగిస్తున్నాయి. రోజు రోజు వాటి బెడదా తీవ్రం కావడంతో ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉండగా, ప్రతి పల్లెలో కోతుల బెడదా తీవ్రంగా ఉంది. నిత్యం ఇళ్లలోకి చొరబడి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు గుంపులు గుంపులుగా ఇళ్ల ప్రహరీలు, రహదారులపై సంచరిస్తున్నాయి. ఎవరి వద్దనైనా ఆహార పదార్థాలు ఉంటే, వారి వెంట పడి లాక్కొని పారిపోతున్నాయి. దుకాణాల్లో ఎవరు లేని సమయంలో తినుబండారాలను ఎత్తుకెళుతున్నాయి. ఇంటి తలుపులు తెరిచి ఉంటే చాలు చొరబడి వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. ఇంట్లో ఉన్న ఆహార పదార్థాలను ఎత్తు కెళ్లతున్నాయి. అంతే కాకుండా ఇంటి పై కప్పు పెంకులను తీసి వేస్తున్నాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నప్పుడు వెంబడిస్తున్నాయి. కోతుల దాడిలో పలువురు గాయపడ్డ సందర్భాలు న్నాయి. వాటి భయం వల్ల విద్యార్థుల వెంట తల్లిదండ్రులు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నివారణ చర్యలు కరవుఅడవులు అంతరించడంతో కోతులు జనా వాసాల్లోకి వస్తున్నాయి. మండల అధికారులు కోతుల నివారణ చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు మెండుగానే ఉన్నాయి. ఇప్పటికైనా కోతుల బెడదా తీర్చడంతో పాటుగా వాటికి ఫుడ్కోర్ట్స్ ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## రాష్ట్ర యోగ పోటీలకు హనీష్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి యోగ పోటీలకు మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన హనీష్ ఎంపికైనట్లు జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పాల శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి యోగ పోటీలో సబ్ జూనియర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన హనీష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 8,9 న రంగారెడ్డి జిల్లాలో జరిగే పోటీలకు హనీష్ పాల్గొంటాడని వివరించారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాబోద్దీన్, పీడీ ఆజయ్, ఉపాధ్యాయలు అభినందించారు.

## క్రీష్ణ స్వామి గుట్టపై రాత్రి వెలసిన విగ్రహాలు





మానకొండూర్, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలోని క్రీష్ణ స్వామి గుట్ట సమీపంలో బుధవారం అర్ధరాత్రి వేళలో పలు దేవుళ్ళ విగ్రహాలు వెలవడంతో గ్రామస్తులు భయందోళనుకు గురైన్నా రు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామంలోని క్రీ ష్ణ స్వామి గుట్టపై గుర్తు తెలియని వ్యక్తి అర్ధరాత్రి వేళ పలు దేవుళ్ళ విగ్రహాలను ఏర్పాటు చేసి గుప్త నిధుల కోసమా, లేక క్షుద్ర పూజల కోసం చేశారేమోనని విగ్రహాలను చూసిన గ్రామస్తులు ఆశ్చర్యానికి గురై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గ్రామానికి ఇటీవల వచ్చిన జీవిస్తూ ఓ పూజారి గా పనిచేస్తున్నా ఆ వ్యక్తి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ పూజారికి దేవుడు కలలో వచ్చి గుట్టపై గుడి నిర్మించాలని వచ్చిన కళతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసులు తెలిపారు.

## చదువుకున్న గురుకులానికే అతిథిగా రావడం గర్వకారణం..

### మానకొండూర్ సిఐ సంజీవ్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

నేను కూడా ఇదే గురుకులంలో చదువుకోవడం జరిగిందని, ఇదే గురుకులానికి చదువు చెప్పిన గురువుల సమక్షంలో జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి అతిథిగా పాల్గొనడం గర్వకారణమని మానకొండూరు సిఐ సంజీవ్ కుమార్ అన్నారు. మానకొండూర్ మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి క్రీడ పోటీలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ సీఐ సంజీవ్ అతిథిగా పాల్గొని, క్రీడాకారులకు,వ్యాయామ ఉపాధ్యాయులకు 50 మందికి క్రీడా దుస్తులను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



గురుకులాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైన న ా క ్ ం ా ్ య ల న ్ ు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలల్లో రాణించాలన్నారు. నేను కూడా ఇదే గురుకులం లో కష్టపడి చదువుకొని పోలీస్ అధికారిగా ఉద్యోగం సాధించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి తనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను, తల్లిదండ్రులను దృష్టిలో కష్టపడి చదువుకోవాలన్నారు. చదువుతోనే ఆర్థికంగా కుటుంబం అభివృద్ధి చెందుతామన్నారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడితే విజయం సాధించవచ్చు అన్నారు. చదువుకున్న వ్యక్తిని సమాజం గొప్పగా గౌరవిస్తుందన్నారు. పేద విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర వైన్స్ ను తొలగించాలి.

### భావండ్ల పల్లియుగంధర్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండల కేంద్రము లో జాతీయ రహదారికి అనుకుని ఉన్న వైన్స్ ను తోలగించాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిడెంట్ కీ వినతి పత్రం గురువారంఅందజేశారు.అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండల కేంద్రంలోని






విఘ్నేశ్వర వైన్స్ జాతీయ రహదారి అనుకోని నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని అందువల్ల మద్యం ప్రియులు ఫుల్ గా తాగి పలుమార్లు రోడ్ క్రాస్ చెస్తున్నప్పుడు యాక్సిడెంట్స్ జరిగి మృత్యువాతపడ్డారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేస్తూ 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని వైన్ షాప్ నడిపిస్తున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ ఎమ్ఆర్పి కంటే అధీక ధరలకు బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారన్నారునిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారిని అనుకుని నిర్వహిస్తున్నందువల్ల రోడ్డుపై వెళ్లేటువంటి వాహనదారులు వాహనాలు ఆపుకొని మద్యం సేవించడం జరుగుతుందని జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని, మద్యం ఎక్కువ సేవించిన మద్యం ప్రియులు రోడ్డుపైకి వచ్చి నానా బీభత్సం సృష్టిస్తున్నారని దీని వల్ల రోడ్డుపై వెళ్లే మహిళలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే విఘ్నేశ్వర వైన్స్ ను రోడ్డుపై నుండి తోలగించాలని యుగేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బాబు, దగ్గుపాటి సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## విద్య ఉద్యోగ స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలి

మల్యాల , ప్రభాతవార్త

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ గురువారం రిజర్వేషన్స్ సాధన సమితి నాయకులు మల్యాల మండలం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో బిల్లును అమలు చేయించే బాధ్యతను తీసుకొని



రిజర్వేషన్స్ అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు, కార్యక్రమంలో దుబ్బాక శివ, గసికంటి ఉపేంద్ర మల్యాల ప్రణీత్ ,,తరు ణ్, దావూద్ ,బాబు ,ఉస్మాన్, రూపేష్, లవన్ పాల్గొన్నారు

## చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలి....

### మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక మహాత్మాజ్యోతి రావు పూలే బాలికల గురుకుల కళాశాలలో గురువారం ఎంజెపిటిబిసికళాశాల ప్రిన్సిపాల్ డా.పి సరిత అధ్యక్షతనిర్వహిస్తున్న జిల్లా స్థాయి(అండర్17) క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా నగర మున్సిపల్



కమిషనర్ ప్రఫుల్ దేశాయిహాజరై నారు.ఈ సందర్భంగా ముందుగా క్రీడా జ్యోతిని వెలిగించి,జెండా ఎగరేసి లాంచనంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో



ఎంజెపిటిబిసి పాఠశాలలకు విద్యా బోధనలో మంచి గుర్తింపు ఉన్నదని అన్నారు. విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం వలన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం,కానీ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని పట్టుదలతో గెలుపు లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, తహసిల్దార్ కే. శ్రీనివాస రెడ్డి, సీఐ సదన్ కుమా ర్, ఎస్సై శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ డా. పి సరిత, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ నర సింహారెడ్డి, ఉపాధ్యాయులు, పీటీలు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవ వేడుకలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం మండల కేంద్రంలో ట్రాక్టర్లచే ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతు సమాజంలో ట్రాక్టర్ యజమానుల పాత్ర కీలకమని, దేశ ఆర్థిక అభివృద్ధికి మూల స్తంభం వారే అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ను గుర్తించి ప్రతి సంవత్సరం జరుపుకోవాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ట్రాక్టర్ యజమానికి రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించాల్సిందిగా, ట్రాక్టర్ యజమానులకు రూ. 3 లక్షల సబ్సిడీ రుణం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొండమీద బిక్షపతి, పుల్ల సురేష్, మాట్ల మల్లేశం, పుల్ల రమేష్, దుప్పటి శోభన్, మాట్ల సంపత్, పుల్ల కృష్ణ, పుల్ల అశోక్, ఆకునూరి సారంగపాణి, పుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో రాణించిన ఎంజెపి కళాశాల విద్యార్థులు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఎగ్జిఎఫ్ 69 అండర్ - 19 క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ పోటీలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి పి. మన్వీత్ కుమార్ హై జంప్ పోటీలలో రాష్ట్రస్థాయి



మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. అతను చూపిన ప్రదర్శన అందరిని ఆకర్షించింది. అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఎం. మన్విత్ ట్రిబుల్ జంప్ పోటీలలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఇద్దరు విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శన వల్ల వారు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. కవితా రెడ్డి, ఏటిపి రాంబాబు, డిడబ్ల్యూ కిరణ్, పిడి పాక వెంకటేష్ విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు క్రీడా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని జాతీయస్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వారి భవిష్యత్తు క్రీడా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆడపిల్లల పై బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

### -- కమలాపూర్ సిఐ హరికృష్ణ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

ఆడపిల్లలను వేధింపులకు గురి చేసే ఆకతాయిలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమలాపూర్ సిఐ హరికృష్ణ హెచ్చరించారు. కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ సిఐ హరికృష్ణ మాట్లాడుతూ..... ప్రజలను మోసం చేసే విధానమే సైబర్ క్రైమ్




అని వివరించారు. ఫైనాన్షియల్ గా మోసాలు జరుగుతున్నాయని అన్నారు. అక్షరాస్యులు, నిరాక్షరాస్యులు అనే తేడా లేకుండా అందరూ దీనికి బాధితులుగా మారుతున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటిపి మోసాలు, లోన్ ఆప్స్ గురించి జాబ్ ఇస్తామని ఎలా మోసం చేస్తారని పలు అంశాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా చదువుకునే విద్యార్థులు చదువు పై శ్రద్ధ ఉంచుకోవాలని, అమ్మాయిల పట్ల వేధింపులకు గురి చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలున్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పోలీసులు పాల్గొన్నారు.

## 263 పశువులకు టీకాలు

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా గురువారం వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో వీణవంక సెక్టార్ పశు వైద్యాధికారి డా. శ్రీకాంత్ తన సిబ్బంది తో కలిసి 263 పశువులకు టీకాలు వేశారు.



## శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రమాణ స్వీకార మహోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం నిజామాబాద్ రోడ్ లోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో గత ఏడు మాసాల క్రితం ప్రాణ ప్రతిష్ట జరిగిన శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజతో పాటు సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, కార్తీక దీపాలంకరణ, నిర్వహించారు తదనంతరం ఆలయ కార్యవర్గం, ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగిందని అనే కార్యవర్గ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులందరికీ నిర్వాహకులు అల్పాహారం అందించారు ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంసాని మహేష్, సుజాత, కోటగిరి శ్రవణ్ కుమార్, కళ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, శ్రీదేవి , భక్తులు మాతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఆస్తికోసమే కోడలి పథకం..

### సినిమా స్టైల్లో చోరీకి విఫల యత్నం... అడ్డొస్తే అత్తామామలను హతం చేయాలంటూ వ్యూహం... వివరాలు వెల్లడించిన డీఎస్పీ సతీష్

.పాల్వంచ క్రైమ్, నవంబర్ 6 (ప్రభాతవార్త):

తన మామ డ్యూటీ చేసిన సమయంలో సంపాదించిన సొమ్ము... పదవి విరమణ పొందిన తరువాత వచ్చిన డబ్బులు.. నగలు.. ఇతర ఆస్తి పత్రాలు గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ... ఎలాగైనా ఆ సొత్తు కాజేయాలని కోడలు పథకం రచించింది అచ్చం సినిమా స్టైల్ లో తన అత్తమామలను బెదిరించి అవసరమైతే హత్య చేసైనా సరే ఆ డబ్బును కాజేయాలని కుట్ర పన్నింది. ఈ కుట్రలో తన కన్న తండ్రి తో పాటు తనకు పుట్టిన కుమారుడిని సైతం వాడుకుంది. తమకు సముచిత స్థానం ఇవ్వడం లేదని భావించి ఈ దారుణానికొడిగట్టింది అయితే అసలు వారు సొత్తు కాజేయకముందే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు... అనుకున్నదొకటి... అయినది ఇంకొకటి... అన్నచందంగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా... అసలు వాస్తవాలు బయటపడ్డాయి.. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం అర్ధరాత్రి 2 గుంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలో దమ్మపేట సెంటర్ దగ్గరలో ఉన్న మారుతి సుజుకి షో రూమ్ దగ్గర ఉన్న అమ్మల గార్డెన్ సమీపంలో 2 కార్లలో కొందరు అనుమానిత వ్యక్తులు ఉండగా నైట్ పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న పాల్వంచ పోలీసులు అనుమానంగా ఉన్న వారిని సోదా చేసారు. వారి వద్ద ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్ లు, మంకీ కాప్ తారస పడ్డాయి. దింతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా... పాల్వంచ దమ్మపేట సెంటర్కు చెందిన అబ్దుల్ రసూల్ తన తల్లి అయిన ఫరా సుల్తాన దగ్గర ఉన్న డబ్బులు దొంగతనం చేయడానికి వచ్చారని, ఎవరైనా అడ్డువస్తే వారిని చంపి అయిన డబ్బులు తీసుకుని రావాలని కత్తి, ఐరన్ రాడ్ లు, 4 మంకీ కాప్స్ తీసుకుని వచ్చామని అన్నారు. దీనికి అబ్దుల్ రసూల్ భార్య ఇసత్ , ఆమె కొడుకు అబ్దుల్ వాజిద్, ఇసత్ తండ్రి మొహమ్మద్ ఒస్మాన్ లు కలిసి పథకం ప్రకారం మొహమ్మద్ ఒస్మాన్ తనతో పాటు, తనకు తెలిసిన బచ్చన్నగుడం, హైదరాబాద్ లకు చెందిన 8 మంది వ్యక్తులను మాట్లాడుకుని ఒక పథకం ప్రకారం పాల్వంచ వచ్చారు. అబ్దుల్ రసూల్ ఇంటి వద్ద రెక్కి నిర్వహిస్తుండగా పెట్రోల్లింగ్ లో ఉన్న పాల్వం టౌన్ ఎస్సై కే.సుమన్ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. వారిని గురువారం జుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్ట్ లో హాజరుపర్చారు. నిందితుల వద్ద నుండి ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్లు, నాలుగు మంకీ టోపీలు, 8 సెల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ సతీష్, ఎస్హెచ్ఓ సుమన్, ఎస్సై కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు. బ్లూ కోర్టు సిబ్బంది హుస్సేన్, అబ్బురం, స్టాఫ్ అండ్ టీం కు డి.ఎస్.పి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## కన్నుల పండుగగా భవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం

### -శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

గార్ల, నవంబర్6, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని బ్రహ్మసూత్రం శివలింగం ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణ మండపంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున 4గంటల నుండి ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ్కుమార్శర్మ ఆలయంలోని కోనేటి గంగాజలంతో స్వామివారిని అభిషేకించారు. అభిషేకాలు, గోత్రనామార్చనలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలలు సమర్పించి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణమండపంలోకి వేదమంత్రాలు, సన్నాయి మేళతాలాలతో భవాని సమేత రామలింగేశ్వరస్వామిన వేంచేయించారు. కళ్యాణతంతులో భక్తులు మండా రాజేందర్-సంధ్య, ఊరుకొండ శ్రీనివాసరావు-విజయశ్రీ, మహేష్-అనూష దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి పీటలమీద కూర్చొగా వేద పండితులు రామాయణం రామాచార్యులు, నంగునూరి ప్రవీణ్కుమార్ వేదమంత్రాల నడుమ కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జిల్లా ధర్మప్రచార మండల సభ్యులు మాలోతు రాములు నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ దంపతులు, లక్ష్మణ్నాయక్ దంపతులు, జయశంకర్ దంపతులు, హాతీరాంనాయక్, రాంభద్రయ్య, శ్రీనివాస్, కృష్ణ, అరుణ, వర్షిత, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సింగరేణిలో సిమెంట్ చోరీ...

### ప్రయివేట్ నిర్మాణాలకు సంస్థ సిమెంట్..

### చోద్యం చూస్తున్న సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్లు...

కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థకు చెందిన సిమెంట్ ను సంస్థలో జరిగే నిర్మాణ పనులకు మాత్రమే వినియోగించాలి. ఐతే దీనికి విరుద్ధంగా .. సిమెంట్ను ఓ కాంట్రాక్టర్ తన ఇంటి నిర్మాణం కోసం వినియోగిస్తున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని నందా తండా పంచాయతీ బంజారాహిల్స్ కాలనీ వద్ద సింగరేణి కొత్తగూడెం కాంట్రాక్టర్ సిమెంట్ ను తన ఇంటి నిర్మాణం కోసం వినియోగిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు సింగరేణి ఎస్ అండ్ పిసి ఇంటెలిజెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. చుంచుపల్లి మండలం నంద తండా గ్రామపంచాయతీ పరిధిలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1లో ఇల్లు నిర్మించుకుంటున్న ఓ వ్యక్తి సింగరేణి సంస్థ సిమెంటును దొంగలిచ్చినట్లు సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకొని సింగరేణి అధికారులు ఐదు బస్తాల సిమెంటును రికవరీ చేశారు. ఈ విషయం పైన సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. చర్యలు తీసుకుంటారో లేదా జాప్యం చేస్తారా వేచి చూడాలి....

## ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించిన డిఎస్ఓ

తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త

జిల్లా సివిల్ సప్లై అధికారి డి.చందన్కుమార్ పలు సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలను గురువారం పరిశీలించారు. సివిల్ సప్లై డిటి కిరణ్తో కలిసి కొత్తగా ఏజెన్సీ ద్వారా ఇచ్చిన మీటర్లను సంబంధిత మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో ట్యాగ్ చేయడం లాంటి వాటిని పరిశీలించారు.

## తైక్వాండో పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన తేలుకుంట కేజీబీవీ విద్యార్థిని

జూలపల్లి, ప్రభాతవార్త:



తేదీ 311 2025 సోమవారం నుండి తేదీ 5 11 2025 బుధవారం వరకు నిర్వహించినటువంటి 69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ తైక్వాండో పోటీలను ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియం నల్గొండ జిల్లాలో నిర్వహించడం జరిగింది.ఇందులో అండర్ 32 కేజీ విభాగంలో జడ్పీహెచ్ఎస్ నంది మేడారం పాఠశాలకు చెందిన ఏ.నవ్య పదవ తరగతి విద్యార్థినికి బ్రాంజ్ మెడల్, తేలుకుంట కేజీబీవీ పాఠశాలకు చెందినటువంటి 9వ తరగతి విద్యార్థిని సిహెచ్.మనస్విని అండర్ 38 కేజీ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు.వీరిని పెద్దపల్లి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ్,జిల్లా యువజన,క్రీడా సమైక్య అధికారి సురేష్,జిల్లా సెక్రెటరీ దాసరి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారని పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ,కోచ్ మాస్టర్ నేపూరి సతీష్ కుమార్ తెలిపారు.

## చిన్నగూడూరులో కార్తీక పౌర్ణమి వేడుకలు

చిన్నగూడూరు, నవంబర్5, ప్రభాతవార్త:

కార్తీకమాసంలో పవిత్రమైన కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని తెల్లవారుజామునుండే భక్తులు ఆకేరువాగులో స్నానం చేసి దీపాలు వెలిగించారు. దీంతో ఉదయం ఆశీర్వాద పరిసర ప్రాంతాలు కార్తీకమాసాన్ని పురస్కరించుకొని చిన్నగూడూరు మండలకేంద్రంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండిశివలింగానికి ప్రత్యేక ప్రత్యేక పూజలు, అభిషేకాలు శివనామస్మరణతో కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. సాయంకాలం సమయంలోశివాలయంలో దీపాలను వెలిగించారు. ప్రత్యేక శివలింగాన్ని పొలిఉన్న దీపాలను ప్రత్యేక ఆకర్షణగా ఉంది.

## కామ్రేడ్ నల్ల నర్సింహారెడ్డి జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

తిరుమలగిరి నవంబర్ 2 ప్రభాతవార్త

ఈనెల 5న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో నిర్వహించే కామ్రేడ్ మల్లు నర్సింలు 32వ వర్ధంతి వేడుకలు జయప్రదం చేయాలని మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు నేత అన్నారు ఆదివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని పెన్షనర్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లు నరసింహులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సిపిఐ పార్టీ నాయకుడిగా ప్రజల విముక్తి కోసం ప్రాణాలు విడిచి ఉద్యమించిన యోధుడు అని ఆయన అన్నారు తెలంగాణ విముక్తి పోరులో పలుమార్లు పోలీసులకు పట్టుబడిన వెన్ను చూపని ధీరుడు అని ఆయన చెప్పారు న్యాయస్థానంలో మూడుసార్లు ఉరిశిక్ష విధించిన భయపడకుండా తన వాదనను అత్యంత చాకచక్యంగా ధైర్యంగా వినిపించి న్యాయస్థానాల చేతనే తెలంగాణ టైగర్ జనగామ సింహం పిలిపించుకొనబడిన వీరుడు అని ఆయన చెప్పారు నరరూప రాక్షసుడు విసునూరు దేశ్ముఖ్ రేపాక రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ దొరసాని కబంధ హస్తాల నుండి జనగామ దేవరుప్పుల ప్రాంత ప్రజలకు విముక్తి కోసం సర్వం ధారపోసిన త్యాగశీలి మల్లు నరసింహులు అని ఆయన చెప్పారు అలాంటి మహనీయుని వర్ధంతి వేడుకలను ఈ ప్రాంతంలో మనం నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అలాంటి మహనీయుని వర్ధంతి సభను ఈ ప్రాంతం నుండి వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు చేను శ్రీనివాస్ తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య బీసీ సంఘం రాష్ట్ర సెక్రెటరీ చంద్రశేఖర్ గౌడ్ బీసీ సంఘం జిల్లా నాయకులు ఆవుల వెంకటేశం యాదవ్ రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమయ్య పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చింతకింది మురళి గిలకత్తుల రాము గౌడు జై చందర్ కందుకూరి ప్రవీణ్ మెతుకు నరసింహ బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.